తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

ప్రథమ సంవత్సరం

వాణిజ్య శాస్త్రం

ప్రాథమిక అభ్యసన దీపిక

(Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022

తెలంగాణ రాష్ట్ర విద్యామండలి
ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం

కామర్స్ & అకౌంటెన్సీ

(తెలుగు మీడియం)

ప్రాథమిక అభ్యసన దీపిక
(BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం
2021-2022

Coordinating Committee

Sri Syed Omer Jaleel, IAS
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

Dr. Md. Abdul Khaliq
Controller of Examinations
Telangana State Board of Intermediate Education

Educational Research and Training Wing

Ramana Rao Vudithyala
Reader

Mahendar Kumar Taduri
Assistant Professor

Vasundhara Devi Kanjarla
Assistant Professor

Learning Material Contributors

M. Sunitha
Principal, Govt. Jr. College (Girls),
Sangareddy, Sangareddy Dist.

M. Krishna Rao
JL in Commerce, Govt. Jr. College,
B.H.E.L, R.R. Dist.

Y. Ravinder
JL in Commerce, Govt. Jr. College,
Hayath Nagar, R.R. Dist.

B. Saidulu
JL in Commerce, Govt. Jr. College,
Vachara, R. R. Dist.

V. Sreekanth
JL in Commerce, Govt. Jr. College,
Shadnagar, R.R. Dist.

ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు రాబోయే 2021 పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలకు విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.

కమీషనర్ & సెక్రెటరీ

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

CONTENTS

కామర్స్

అధ్యాయం - 1	వ్యాపారం మౌలిక మరియు ప్రాథమిక అంశాలు	1
అధ్యాయం - 2	వ్యాపార వ్యవస్థ స్వరూపాలు	5
అధ్యాయం - 3	కంపెనీ చట్టం 2013 ప్రకారం కంపెనీ స్థాపన	11
అధ్యాయం - 4	వ్యాపార విత్తం - మూలాధారాలు	16
అధ్యాయం - 5	సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు మరియు బహుళ జాతి సంస్థలు - e-వ్యాపారం	20

అకౌంటెన్సీ

అధ్యాయం - 1	ఎకౌంటింగ్ పరిచయం	24
అధ్యాయం - 2	సహాయక చిట్టాలు	29
అధ్యాయం - 3	నగదు పుస్తకం మరియు బ్యాంక్ నిల్వల సమన్వయ పట్టిక	32
అధ్యాయం - 4	అంకణా మరియు తప్పుల సవరణ	39
అధ్యాయం - 5	ముగింపు లెక్కలు	43

యూనిట్ **1**

వ్యాపారం మౌలిక మరియు ప్రాథమిక అంశాలు

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. వ్యాపారం

జ. "వస్తువుల కొనుగోలు అమ్మకం ద్వారా సంపద సృష్టించడం లేదా సేకరించడంలో నిమగ్నమయ్యే మానవ కార్యకలాపాలే వ్యాపారం.

2. వృత్తి

జ. ప్రత్యేకమైన చదువు నైపుణ్యం కలిగిన వ్యక్తిగతమైన సేవలను అందించడంలో నిమగ్నమయ్యే పనులను వృత్తులు అంటారు.

3. ఉద్యోగం

జ. ఒక ఒప్పందాన్ని అనుసరించి లేదా సేవా నియమాల ప్రకారం యాజమాని చేయమని ఆదేశించిన పనులను నిర్వర్తించడమే ఉద్యోగం. యాజమాని-ఉద్యోగి మధ్య ఉండే సంబంధం.

4. నష్టభయం

జ. వ్యాపారంలో నష్టం వచ్చే అవకావాన్ని 'రిస్క' లేదా 'నష్టభయం' అంటారు.

5. స్వదేశీ వర్తకం

జ. ఒక దేశం యొక్క సరిహద్దుల లోపల జరిగే వర్తకాన్ని స్వదేశీ వర్తకం అంటారు.

6. ఎంట్రిపో వర్తకం

జ. ఇంకో దేశానికి ఎగుమతి చేయాలనే ఉద్దేశంతో మరో దేశం నుండి సరుకులను దిగుమతి చేసుకోవడాన్ని "ఎంట్రిపో వర్తకం" అంటారు.

7. ఉద్గ్రహణ పరిశ్రమ

జ. ప్రకృతి నుంచి ముడి పదార్థాలను సేకరించడం లేదా పొందడం నిమగ్నమయ్యే పనులను చేపట్టే పరిశ్రమను ఉద్గ్రహణ పరిశ్రమ అంటారు.

SHORT ANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. వ్యాపారాన్ని నిర్వచించండి. దాని లక్షణాలను వివరించండి?

జ. "వస్తువుల కొనుగోలు అమ్మకం ద్వారా సంపద సృష్టించడం లేదా సేకరించడంలో నిమగ్నమయ్యే మానవ కార్యకలాపాలే వ్యాపారం". వ్యాపారం యొక్క ముఖ్య లక్షణాలు.

1. **ఆర్థిక కార్యకలాపము :** వ్యాపారం అనేది ఆర్థిక కార్యకలాపము. దానిని డబ్బు లేదా లాభాన్ని సంపాదించాలనే ప్రధాన ధ్యేయంతో చేపట్టడం జరుగుతుంది.
2. **వస్తు-సేవలతో వ్యవహరిస్తుంది:** ప్రతి వ్యాపార సంస్థ తిరిగి అమ్మి లాభాన్ని సంపాదించాలి అనే ఉద్దేశంతో వస్తు సేవలను కొనుగోలు చేయడమో ఉత్పత్తి చేయడమో చేస్తుంది.
3. **ప్రయోజనాల సృష్టి:** వ్యాపారం వస్తువులను మానవుల కోరికలను తీర్చే ఉపయోగకరమైన అంశాలుగా మటస్తుంది. కాలి స్థల రూపం విభిన్న ఇతర ప్రయోజనాలను వస్తువులకు సృష్టిస్తుంది.
4. **పునరావృతమయ్యే వ్యవహారాలు:** వ్యాపారంలో కొనుగోలు అమ్మకం ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.
5. **లాభాపేక్ష:** వ్యాపారం యొక్క ప్రాథమిక మరియు ప్రధాన ఉద్దేశ్యం 'లాభార్జన'.

2. వ్యాపారం యొక్క వివిధ ధ్యేయాలను వివరించండి?

జ. **వ్యాపార ధ్యేయాలు**

ఆర్థిక ధ్యేయాలు	**సామాజిక ధ్యేయాలు**
1. లాభాల సంపాదన	1. నాణ్యమైన వస్తువులను సేవలను సమంజసమైన ధరలకు సమకూర్చడం
2. ఖాతాదారుల సృష్టి	2. ఉద్యోగులకు సముచిత ప్రతిపలం
3. నవకల్పన	3. ఉద్యోగాల కల్పన
మానవ సంబంధిత ధ్యేయాలు	**జాతీయ ధ్యేయాలు**
1. కార్మిక సిబ్బంది సంక్షేమం	1. వనరుల గరిష్ట వినియేగం
2. మానవ వనరుల అభివృద్ధి	2. చిన్న తరహ పరిశ్రమల అభివృద్ధి
3. సిబ్బంది పాల్గొనే నిర్వహణ	3. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

3. పరిశ్రమ అంటే ఏమిటి? వివిధ రకాలైన పరిశ్రమలను సోధాహరణంగా వివరించండి.

జ. వ్యాపారంలోని అంతర్భాగం పరిశ్రమ సహజ మరియు మానవ వనరులను ఉపయోగిస్తూ వస్తు-సేవలను ఉత్పత్తి చేసే సంస్థను పరిశ్రమ అంటారు.

పరిశ్రమలలో రకాలు

1. **ప్రాథమిక పరిశ్రమలు:** ప్రకృతితో సంబంధం కల్గిన పనులను నిర్వర్తిస్తూ, ప్రకృతి సహాయంతో వస్తు-సేవలను ఉత్పత్తి చేసే పరిశ్రమలను ప్రాథమిక పరిశ్రమలు అంటారు. ఈ పరిశ్రమలు పూర్తిగా ప్రకృతితో ముడిపడి ఉంటాయి. ఉదా: వ్యవసాయం.
2. **ప్రజనన పరిశ్రమలు:** అంతరించిపోతున్న మరియు కనుమరుగు అవుతున్న కొన్ని జాతుల మొక్కలను మరియు జంతువులను పెంచడం. ఉదా: కొళ్ళ పెంపకం, పశు సంరక్షణ.
3. **ఉద్గహణ పరిశ్రమలు:** ప్రకృతిలోని సహజవనరులైన భూమి, గాలి, నీరులను ఉపయోగించి వస్తు ఉత్పత్తి చేసే పరిశ్రమలను ఉద్గహణ పరిశ్రమలు అంటారు. ఉదా: గనులు తవ్వకం, పెట్రోలు

TSBIE

4. **ఉత్పాదక పరిశ్రమలు:** యంత్రాలు మరియు మానవ వనరుల సహాయంతో ముడి పదార్థాలను పూర్తిగా తయారైన వస్తువులుగా మల్చుటకు స్థాపించబడే పరిశ్రమలను ఉత్పాదక పరిశ్రమలు అంటారు. ఉదా: వస్త్రాలు, రసాయానాలు.
5. **నిర్మాణ పరిశ్రమలు :** భవనాలు వంతెనలు డామ్‌లు మొదలగు వాటిని నిర్మించడానికి ఉద్దేశించిన పరిశ్రమలు ఈ నిర్మాణ పరిశ్రమలు.

4. వాణిజ్యం అంటే ఏమిటి? వాణిజ్యంలోని వివిధ భాగాలను వివరించండి.

జ. వస్తువుల వినియోగంలో వ్యక్తులను ప్రదేశానికి కాలానికి సంబంధించిన అవరోధాలను తొలగించడం కోసం చేసే పనుల సముదాయమే వాణిజ్యం.

వాణిజ్య – శాఖలు

1. వర్తకం 2. వర్తక సదుపాయాలు

1. **వర్తకం:** ఇది కొనుగోలుదారులను అమ్మకందారులను కలుపుతుంది. ఈ వర్తకాన్ని రెండు విధాలుగా విభజించవచ్చు.

(ఎ) స్వదేశీ వర్తకం) (బి) విదేశీ వర్తకం

(ఎ) స్వదేశీ వర్తకం: ఒక దేశం యొక్క సరిహద్దుల లోపల జరిగే వర్తకాన్ని స్వదేశీ వర్తకం అంటారు. దీన్ని అంతర్గత వర్తకం అని కూడా పిలుస్తారు.

ఈ స్వదేశీ వర్తకం తిరిగి రెండు రకాలు :

(1) టోకు వర్తకం (2) చిల్లర వర్తకం

(1) **టోకు వర్తకం:** పెద్ద పెద్ద పరిమాణాలలో వస్తువులను కొనుగోలు, అమ్మకం చేయడాన్ని టోకు వర్తకం అంటారు.

(2) **చిల్లర వర్తకం:** చిన్న చిన్న పరిమాణాలలో వస్తువులను కొనుగోలు , అమ్మకం చేయడాన్ని చిల్లర వర్తకం అంటారు.

(బి) **విదేశీ వర్తకం:** రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల మధ్య వస్తు సేవల క్రయ విక్రయాలు జరిగితే దానిని విదేశీ వర్తకం అంటారు. ఇవి మూడు విభాగాలుగా

(ఎ) ఎగుమతి వర్తకం (బి) దిగుమతి వర్తకం (సి) ఎంట్రిపో వర్తకం

ఎగుమతి వర్తకం: విదేశాలకు సరుకులను అమ్మకం చేయడాన్ని ఎగుమతి వర్తకం అంటారు.

దిగుమతి వర్తకం: ఇతర దేశాల నుంచి సరుకులను కొనుగోలు చేయడాన్ని దిగుమతి వర్తకం అంటారు.

ఎంట్రిపో వర్తకం: ఒక దేశం నుంచి సరుకులను దిగుమతి చేసుకొని వేరొక దేశానికి ఎగుమతి చేసే వ్యాపారాన్ని ఎంట్రిపో వర్తకం అంటారు.

2. **వర్తక సదుపాయాలు**

(1) రవాణా (2) కమ్యూనికేషన్ (3) గిడ్డంగ్‌లు (4) బ్యాంకింగ్ (5) భీమా (6) ప్రకటనలు

5. వర్తకాన్ని నిర్వచించి వివిధ రకాల వర్తక సదుపాయాలు గురించి వివరిచంచండి?

జ. వాణిజ్యంలో ఒక ప్రధాన భాగం వర్తకం. ఇది కొనుగోలుదారులను, అమ్మకందారులను కలుపుతుంది. ఈ వర్తకం చేసే వ్యక్తిని వర్తకుడు అంటారు.

వివిధ రకాల వర్తక సదుపాయాలు

(1) **రవాణా:** వస్తు సేవలను రెండు ప్రాంతల మధ్య ఎలాంటి అడ్డంకులు లేకుండా చేరే వేయడానికి సహాయపడు వర్తక సదుపాయామే రవాణా ఇది వస్తు–సేవలను దూరంగా ఉండే రెండు ప్రాంతాల మధ్య ఎలాంటి కాలయాపన

గాని అవరోదాలు గాని లేకుండా పంపిణీ చేస్తుంది. తద్వారా వస్తు-సేవలకు స్థల ప్రయోజనాన్ని సృష్టిస్తుంది.

(2) **కమ్యూనికేషన్ :** ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సమాచారాన్ని పంపడం. వస్తువుల ధరలు అనుమతించిన డిస్కౌంట్ తుది నిర్ణయం తీఃసఱుయికోటవడానికి సమాచారం ఒకరి నుంచి ఇంకొకరికి స్పష్టంగా చేరాలి.

(3) **గిడ్డంగులు:** వస్తువులను ఉత్పత్తి అయిన కాలం నుండి అవి పూర్తిగా వినియోగించబడే కాలం వరకు నిలువ చేయడానికి గిడ్డంగులు సహాయపడతాయి. ఇలా సరుకులను నిల్వ చేయడం ద్వారా గిడ్డంగులు వాటికి "కాల ప్రయోజనాన్ని" సృష్టిస్తాయి.

(4) **భీమా :** నష్ట భయాలను భీమా తగ్గిస్తుంది. ఇది ముఖ్యమైన వర్తక సదుపాయం. ప్రతి వ్యాపారంలోనూ అనిశ్చిత పరిస్థితి ఉంటుంది.

(5) **బ్యాంకింగ్ :** వ్యాపారస్తునికి ఆర్థిక అవసరాలు ఉంటాయి. ఇలాంటి ఆర్థిక అవరోదాన్ని బ్యాంకులు తొలగిస్తాయి. రుణాలు మంజూరు ద్వారా నిధులను కల్పిస్తాయి.

(6) **ప్రకటనలు:** మార్కెట్లోని వివిధ వస్తువుల ఉపయోగాలు లభించే ప్రదేశాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రకటనలు అందజేస్తాయి.

❊❊❊❊❊

TSBIE

యూనిట్ **2**

వ్యాపార వ్యవస్థ స్వరూపాలు

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. సొంత వ్యాపారం

జ. మూలధనాన్ని సమకూర్చడానికి, వ్యాపార నష్టభయాన్ని భరించడానికి వ్యాపార నిర్వహణను చేపట్టడానికి కేవలం ఒకే వ్యక్తి భాధ్యత వహించే వ్యాపార వ్యవస్థను "సొంత వ్యాపారం" అంటారు.

2. సహకార సంఘం

జ. సహకార సూత్రాలకు అనుగుణంగా సభ్యుల ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించే ధ్యేయంతో స్థాపించిన సంస్థను 'సహకార సంస్థ' అంటారు.

3. కర్త

జ. ఉమ్మడి హిందూ కుటుంబంలో అందరికంటే వయసులో పెద్దవాడైన వ్యక్తిని 'కర్త' లేదా నిర్వాహకుడు అంటారు. ఇలానే వ్యాపారాన్ని నిర్వహిస్తాడు.

4. భాగస్వామ్య ఒప్పందం

జ. భాగస్వామ్యం యొక్క నియమ నిబంధనలతో కూడిన పత్రాన్ని "భాగస్వామ్య ఒప్పందం" అంటారు. ఈ ఒప్పందం రాతపూర్వకంగా, అందరి భాగస్తుల సంతకాలను కలిగి ఉంటుంది.

5. సక్రియ భాగస్తుడు

జ. దైనందిన వ్యాపార కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే భాగస్తుడు లేదా పనిచేసే భాగస్తుడిని సక్రియ భాగస్తుడు అంటారు.

6. పరిమిత రుణ భాద్యత భాగస్వామ్య సంస్థ

జ. పరిమిత రుణభాద్యత భాగస్వామ్యం అనేది ఒక చట్టప్రకారం నమోదు కాబడి ఏర్పాటు చేయబడిన, ఒక కార్పోరేట్ సంస్థ. ఇది భాగస్తుల నుండి ప్రత్యేక న్యాయ సత్యాన్ని కలిగి ఉంటుంది.

7. ఉద్గ్రహణ పరిశ్రమ

జ. ప్రకృతి నుంచి ముడి పదార్థాలను సేకరించడం లేదా పొందడం నిమగ్నమయ్యే పనులను చేపట్టే పరిశ్రమను ఉద్గ్రహణ పరిశ్రమ అంటారు.

TSBIE

SHORTANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. సొంత వ్యాపారాన్ని నిర్వచించి, దాని లక్షణాలను తెలపండి?

జ. **నిర్వచనం:** జే.ఎల్.హాన్సన్: మూలధనాన్ని సమకూర్చడానికి, వ్యాపార నష్ట భయాన్ని భరించడానికి, వ్యాపార నిర్వహణను చేపట్టడానికి కేవలం ఒకే వ్యక్తి భాద్యత వహించే వ్యాపార వ్యవస్థను “సొంత వ్యాపారం” అంటారు.

సొంత వ్యాపారం – లక్షణాలు

1. **వ్యక్తిగత శ్రద్ధ:** సొంత వ్యాపారం ప్రారంభించాలనే కోరిక కలిగిన ఒక వ్యక్తి శ్రద్ధాసక్తులతో, ప్రణాళికలను తయారుచేసే, అవసరమైన ఉత్పత్తి కారకాలశ్రీను సమకూర్చుతాడు. వ్యాపారంలో వచ్చే లాభనష్టాలను తానే అనుభవిస్తారు.
2. **ఒకే యజమాని:** ఒకే వ్యక్తి యాజమానిగా, అన్ని వనరులను తానే సమకూర్చుకొని, తనకోసం వ్యాపారాన్ని ప్రారంభించి, తానే వ్యాపార కార్యకలపాలను నిర్వహిస్తారు.
3. **చట్టపరమైన లాంచనాలు తక్కువ:** సంస్థ స్థాపనకు, నిర్వహణకు చట్టపరమైన లాంచనాలు తక్కువ. అందువల్ల స్థాపించడం, రద్దు చేయడం చాలా సులభం.
4. **అపరిమిత ఋణబాధ్యత:** సొంత వ్యాపారి ఋణభాద్యత అపరిమితం. వ్యాపారంలో నష్టాలకు సంస్థ ఆస్తులు సరిపోనట్లయితే తన వ్యక్తిగత ఆస్తులను అమ్మి వ్యాపార అప్పులను చెల్లించవలసి ఉంటుంది.
5. **యాజమాన్యం, నిర్వహణ రెండూ ఒక్కటే:** సొంత వ్యాపారంలో యజమాని, నిర్వాహకుడు ఒక్కడే. తన నైపుణ్యాన్ని, జ్ఞానాన్ని తన వ్యాపార నిర్వహణకు ఉపయోగిస్తారు.
6. **వ్యక్తిగత ప్రేరణ:** సంస్థలో వచ్చే లాభనష్టాలకు తానే భాద్యత వహిస్తాడు. ఎక్కువగా కష్టపడి పనిచేస్తే ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చును. కష్టపడి పనిచేయడానికి ప్రోత్సాహానిస్తుంది.
7. **రహస్యాలను కాపాడుట:** అన్ని రకాల వ్యాపార నిర్ణయాలను సొంత వ్యాపారి ఒక్కడే తీసుకుంటాడు. కావున వ్యాపార రహస్యాలను తన వద్ద గోప్యంగా ఉంచుకుంటాడు.
8. **ప్రత్యేక వ్యక్తిత్వం లేకపోవడం:** సొంత వ్యాపారానికి యాజమాని నుంచి వేరుగా వ్యక్తిత్వం లేదు. సొంత వ్యాపారం, సొంత వ్యాపారి రెండు ఒక్కటే.
9. **ఏక వ్యక్తి నియంత్రణ:** వ్యాపార సంస్థకు సంబంధించిన నిర్వహణ పూర్తి నియంత్రణ శక్తి సొంత వ్యాపారి కలిగి ఉంటాడు. సొంత వ్యాపారి తన ఇష్టానుసారంగా వ్యాపారాన్ని నిర్వహించుకోవచ్చు.
10. **పరిమిత ప్రాంతానికి కార్యకలాపాలు:** సొంత వ్యాపారి పరిమితి వనరులు, పరిమిత నిర్వహణశక్తి కలిగి ఉన్నందువల్ల, సొంత వ్యాపార వ్యవస్థ చేపట్టే కార్యకలాపాలు పరిమిత ప్రాంతానికి మాత్రమే విస్తరిస్తాయి.

2. ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపారం – లక్షణాలు

నిర్వచనం : ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తూ కొనసాగే వ్యాపారాన్ని ఉమ్మడి మిందూ కుటుంబ వ్యాపారం అంటారు. కుటుంబ పెద్దనే వ్యాపార పెద్దగా కొనసాగుతాడు. ఇతనిని ‘కర్త’, మిగతా సత్యాలను ‘సహకారసులు’ అంటారు.

లక్షణాలు – ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపారం

1) **స్థాపన:** ఉమ్మడి మిందూ కుటుంబ వ్యాపారంలో కనీసం ఇద్దరు సభ్యులు ఉండి కొంత వారసత్వ ఆస్తిని కలిగి ఉండాలి. ఈ వ్యాపార వ్యవస్థ ఒప్పందం ప్రకారం కాకుండా హిందూ చట్టం అమలు ద్వారా సృష్టించబడుతుంది.
2) **హిందూ చట్టం ప్రకారం నిర్వహణ:** ఈ వ్యాపార వ్యవస్థ ఉమ్మడి యాజమాన్యంలో ఉంటుంది. ఇది హిందూ వారసత్వ చట్టం, 1956 ప్రకారం నిర్వహించబడి, నియంత్రించబడుతుంది.

TSBIE

3) **సభ్యత్వం:** ఉమ్మడి కుటుంబంలో జన్మించడం వల్లనే వ్యాపారంలో సభ్యత్వం లభిస్తుంది. బయటి వ్యక్తులను వ్యాపారంలో మాదిరిగా సహవారసులుగా అనుమతించు. దత్తత తీసుకోవడం, వివాహం వల్ల బయటి వ్యక్తిని కూడా వారసునిగా తీసుకోవచ్చు.

4) **నిర్వహణ:** కుటుంబంలోని వయస్సులో పెద్దవాడైన వ్యక్తి నిర్వహిస్తాడు. అతడిని కర్త అంటారు. మిగతా సభ్యులకు నిర్వహణలో పాలుపంచుకునే హక్కు ఉండదు.

5) **లాభాల పంపిణీ:** ఉమ్మడి యాజమాన్యంలో నిర్వహించబడుతుంది. కావున వ్యాపారంలో లాభాలను సహవారసులందరూ సమానంగా పొందుతారు.

6) **ఋణ భాద్యత:** సహవారసుల ఋణ భాద్యత వ్యాపారంలోని వారి వాటా విలువకు మాత్రమే పరిమితం. కాని కర్త అపరిమిత ఋణభాద్యత కలిగి వ్యాపార అప్పులను చెల్లించడానికి వ్యక్తిగత ఆస్తులను కూడా ఉపయోగించవలసి ఉంటుంది.

7) **మనుగడ:** సహవారసుల మరణం సంస్థ మనుగడుపై ఎలాంటి ప్రభావం చూపించదు. కర్త మరణించినట్లయితే, అతని తర్వాత వయస్సులో పెద్దవాడైన వ్యక్తి కర్త అవుతాడు. కొనసాగుతుంది. కోర్టు ద్వారా విడిపోవడం, లేదా పరస్పరం అంగీకారం ద్వారా వ్యాపారంను రద్దు చేయవచ్చును.

8) **ఖాతాలు:** వ్యాపారానికి సంబంధించిన ఖాతాలన్నింటిని కర్త నిర్వహిస్తాడు. కానీ ఇదికర్త యొక్క భాద్యత కాదు, సభ్యులెవ్వరికీ బాధ్యుడు కాదు.

3. భాగస్తులలో వివిధ రకాలను వివరించండి?

జ. **1. నిర్వహణ కార్యకలాపాల్లో పాల్గొనే విధానం ఆధారంగా**

1) **సక్రియ భాగస్తుడు:** దైనందిన వ్యాపార కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే లేదా పనిచేసే భాగస్తుడుని సక్రియ భాగస్తుడు అంటారు. వివిధ హోదాలలో ఉంటే నిర్వహకుడుగా, వ్యవస్థాపకుడిగా, సలహాదారుడుగా మరియు నియంత్రికుడిగా కార్యకలాపాలను నిర్వహిస్తాడు.

2) **నిష్క్రియ భాగస్తుడు:** దైనందిన వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొనని భాగస్తుడిని నిష్క్రియ లేదా నిద్రాణ భాగస్తుడు అంటారు. సంస్థకు మూలధనాన్ని సమకూర్చి, లాభనష్టాలను పంచుకుంటాడు.

2. లాభాలను పంపిణీ ఆధారంగా

1) **నామ మాత్రపు భాగస్తుడు:** పేరుకు మాత్రం భాగస్తునిగా ఉంటూ పెట్టుబడి పెట్టకుండా, నిర్వహనలో పాలుపంచుకోని భాగస్తుడిని నామ మాత్రపు భాగస్తుడు అంటారు. ఇతను లాభాలను పంచుకోవడం, సంస్థ బయటి వారితో చేసే కార్యకలపాలకు భాద్యుడే.

2) **లాభాలలో భాగస్తుడు:** సంస్థ నస్టాలతో సంబంధం లేకుండా లాభాల్లో మాత్రమే వాటా పొందే భాగస్తుడిని లాభాల్లో భాగస్తుడు అంటారు. ఇది మైనర్లకు మాత్రమే వర్తిస్తుంది.

3. ఋణభాద్యత ఆధారంగా

1) **పరిమిత భాగస్తులు:** పరిమిత భాగస్తుల ఋణభాద్యత వారి వాటా మూలధనానికే పరిమితమై ఉంటుంది. ఈ రకమైన భాగస్తులు కొన్ని యూరోపియన్, అమెరికా దేశాల్లో మాత్రమే కనబడతాయి. భారతదేశంలో 31, మార్చి 2009న పరిమిత ఋణభాద్యత చట్టం 2008 రూపొందించబడింది.

2) **సాధారణ భాగస్తులు:** అపరిమిత ఋణ భాద్యత ఉన్న భాగస్తులను సాదారణ భాగస్తులు అంటారు.

TSBIE

4. భాగస్తుల ప్రకవర్తన వ్యవహరించే విధానం ఆధారంగా

1) **భావిత భాగస్తుడు:** ఒక వ్యక్తి తాను ఒక భాగస్వామ్య, సంస్థలో భాగస్తుడిని అని ప్రజలు నమ్మేవిధంగా ప్రవర్తించే వ్యక్తిని భావిత భాగస్తుడు అంటారు.

2) **మౌన నిర్ణీత భాగస్తుడు:** ఒక భాగస్తుడు లేదా భాగస్వామ్య సంస్థ ఒక వ్యక్తిని భాగస్తునిగా ప్రకటించినప్పుడు దానిని అతడు భాగస్తుడిని కాదని ఖండించినప్పుడు అతనిని మౌన నిర్ణీత భాగస్తుడిగా పరిగణిస్తారు.

5. భాగస్వామ్య ఒప్పందం – అంశాలు

భాగస్వామ్యం యొక్క నియమ నిబంధనలతో కూడిన పత్రాన్ని భాగస్వామ్య ఒప్పందం అంటారు. ఇవి రాతపూర్వకంగా ఉండి అందరి భాగస్తుల సంతకాలను కలిగి, రిజిస్ట్రార్ వద్ద నమోదు చేసుకుంటారు. భాగస్తుల మధ్య సంబందం, వారి హక్కులు, విధులు భాధ్యతలను ఒప్పందం నిర్వచిస్తుంది.

సాధారణంగా భాగస్వామ్య ఒప్పందంలో కింద పేర్కొన్న అంశాలు ఉంటాయి.

1) సంస్థ పేరు	2) వ్యాపార స్వభావం
3) భాగస్తులపేర్లు, చిరునామాలు	4) వ్యాపార ప్రదేశం
5) భాగస్వామ్య కాలవ్యవధి (నిర్ణయించినట్లయితే)	6) ప్రతిభాగస్తుడు సమకూర్చవలసిన మూలధన మొత్తం
7) లాభనష్టాల పంపిణీ నిష్పత్తి	8) భాగస్తుల హక్కులు, విధులు, భాధ్యతలు
9) భాగస్తులకు చెల్లించే జీతాలు, సొంత వాడుకాలు	10) ఖాతాల తయారీ, వాటి తనిఖీ
11) సంస్థను రద్దు పరిచే విధానం	12) తగాదాల పరిష్కారపద్దతి.

ESSAY ANSWER TYPE QUESTIONS

1. సహకార సంఘాన్ని నిర్వచించి, దాని లక్షణాలను వివరించండి?

జ. **విషయ పరిచయం:** కో ఆపరేషన్ అనే పదం లాటిన్ భాషలోని కో–ఆపరి అనే పదం నుంచి ఉద్భవించింది. 'కో' అంటే 'తో' అని 'అపరి' అంటే 'పనిచేయడం' అని అర్థం అందువల్ల కో–ఆపరేషన్ అంటే కలిసి పనిచేయడం.

నిర్వచనం: భారత సహకార సంఘాల చట్టం, 1912 సెక్షన్–4 ప్రకారం సహకార సూత్రాలకు అనుగుణంగా సభ్యుల ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించే వ్యయాలతో స్థాపించిన సంస్థను "సహకార సంస్థ" అంటారు.

సహకార సంఘాల లక్షణాలు

1. **స్వేచ్ఛా సంఘం:** సభ్యులకు సేవలందించే ఉద్దేశంతో ఏర్పాట చేసిన స్వచ్ఛంద సంఘమే సహకార సంస్థ. ఈ సహకార సంఘంలో ప్రవేశించడానికి, సంస్థ నుండి విరమించడానికి ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుంది.
2. **స్వేచ్ఛా సభ్యత్వం:** ఈ సంస్థలో కుల, మత, జాతి, రంగు లింగ వివక్షతతో సంబంధం లేకుండా ఏ వ్యక్తి అయినా, ఒకే రకమైన ఆర్థిక ఆసక్తి కలిగిన వ్యక్తులు ఎవరైనా సంఘంలో సభ్యులుగా చేరవచ్చు.
3. **సభ్యుల సంఖ్య:** సహకార సంఘంను ఏర్పాటు చేయడానికి కనీసం 10 మంది వ్యక్తులు అవసరం. బహుళ రాష్ట్ర సహకార సంఘాలలో ప్రతి రాష్ట్రం నుండి కనీసం 50 మందికి తగ్గకుండా సభ్యులు ఉండాలి. గరిష్ట సభ్యుల సంఖ్యకు సంబంధించి ఎలాంటి పరిమితి విధించలేదు.
4. **సంఘం నమోదు :** భారతదేశంలో సహకార సంఘాలను సహకార సంఘాల చట్టం, 1912 ప్రకారంగా లేదా రాష్ట్ర సహకార సంఘాల చట్టం ప్రకారం గాని నమోదు చేయించాలి. బహుళ రాష్ట్ర సహకార సంఘాలను బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 2002 ప్రకారం నమోదు చేయించాలి.
5. **ప్రభుత్వ నియంత్రణ:** నమోదు తప్పనిసరైనందువల్ల ఈ సంఘాలను ప్రభుత్వం నియంత్రణ, పర్యవేక్షణ చేస్తుంది.

TSBIE

సహకార శాఖ వారు ఈ సంఘాల పనితీరును పరిశీలిస్తారు. ప్రతి సంఘం తగు ఖాతాలను ప్రభుత్వ సహకార శాఖ వారిచే తప్పకుండా ఆడిట్ చేయించాలి.

6. **మూలధనం:** సంఘానికి అవసరమైన మూలదనాన్ని సభ్యులు సమకూర్చుతాఉ. ఈ మూలదనం పరిమితంగా ఉండటం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి శిఖరాగ్ర సంస్థల నుంచి వచ్చే రుణాలు, గ్రాంట్లపై ఆదారపడతాయి.

7. **ప్రజాస్వామిక సూత్రాలపై నిర్వహణ:** ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహణలో పాల్గొనే హక్కు ప్రతి సభ్యునికి ఉంటుంది. 'ఒక వ్యక్తి ఒక ఓటు' అనే ప్రాతిపదికపై నిర్వహణ కమిటిని ఎన్నుకుంటారు. ఈ నిర్వహన కమిటి విధులను సంఘం సర్వసభ్య సమావేశంలో నిర్ణయిస్తారు.

8. **సేవా లక్ష్యం:** అన్ని సహకార సంఘాల ప్రాథమిక ధ్యేయం సభ్యులకు సేవలందించడం, ఇతర వ్యాపార సంస్థల మాదిరిగా లాభార్జన ధ్యేయం కాదు.

9. **ఒక వ్యక్తి, ఒక ఓటు**: సంఘంలో ఒక వ్యక్తికి ఎన్ని వాటాలున్నప్పటికి ఒక సభ్యునికి ఒక ఓటు మాత్రమే ఉంటుంది. సంఘ నిర్వహణలో అందరూ సభ్యులకు సమాన హక్కు ఉంటుంది.

10. **మిగులు పంపిణీ:** సంఘ సభ్యులకు పరిమిత డివిడెంట్లను పంపిణీ చేయగా మిగిలిన లాభాలను కొంత మొత్తం భోనస్ రూపంలో సభ్యులకు పంపిణీ చేస్తుంది. మరి కొంత మొత్తాన్ని రిజర్వు చేయడం జరుగుతుంది. ఆ తర్వాత మిగిలిన మొత్తాన్ని సంఘ సంక్షేమానికి కేటాయిస్తుంది.

11. **పెట్టుబడిపై రాబడి:** సంస్థలోని మిగులు నుండి భోనస్ పంపిణీ చేసే ముదు, డివిడెండ్ల రూపంలో సభ్యులు తమ పెట్టుబడిపై రాబడి పొందే హక్కును కలిగి ఉంటారు.

12. **నగదు వర్తకం:** సహకార సంఘాల యొక్క అతి ముఖ్యమైన సూత్రం నగదుపై వర్తకం నిర్వహించడమే, రాని బాకీలు, వసూలు ఖర్చులు నివారణతో అదాయంను చేకూరుస్తుంది.

2. భాగస్వామ్యాన్ని నిర్వచించి, దాని ప్రయోజనాలను, లోపాలు చర్చించండి?

జ. **భారత భాగస్వామ్య చట్టం, 1932 సెక్షన్ 4 ప్రకారం**

అందరుగాని,, అందరి తరుపున కొందరుగాని వ్యాపారం నిర్వహిస్తూ, అందులోని లాభాలు పంచుకోవడానికి అంగీకరించిన వ్యక్తుల మధ్య ఉన్న సంబంధమే భాగస్వామ్యం.

భాగస్వామ్య సంస్థ–ప్రయోజనాలు

1) **స్థాపన సులభం:** అధిక చట్టబద్ధమైన అంచనాలు లేకుండా భాగస్వామ్యాన్ని సులభంగా స్థాపించవచ్చు. దీని స్థాపనకు రాతపూర్వకమైన లేదా నోటి మాటల ద్వారానైనా ఏర్పరచుకున్న సాదారణ ఒప్పందం సరిపోతుంది. నమోదు తప్పనిసరికాదు.

2) **అధికవనరుల లభ్యం:** సొంత వ్యాపార సంస్థతో పోలిస్తే ఈ వ్యాపారంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఉంటారు. అందువల్ల వ్యాపారానికి అధిక నిధులు / వనరులు లభ్యమవుతాయి.

3) **మంచి నిర్ణయాలు:** ప్రతి భాగస్తునికి వ్యాపార నిర్వహణలో పాల్గొనే హక్కు ఉండటం వలన ఇతర భాగస్తులను సంప్రదించి మంచి నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

4) **ప్రత్యేకీకరణ ప్రయోజనాలు:** అందరు భాగస్తులు వారికి వ్యక్తిగతంగా ఉన్న ప్రత్యేక నైపుణ్యం, పరిజ్ఞానాన్ని అనుసరించి వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొంటారు.

5) **మార్పుకు అనుకూలం:** భాగస్వామ్య సంస్థ ఏ సమయంలోనైనా అందరి భాగస్తుల అనుమతితో వ్యాపార సంస్థ పరిమాణాన్ని లేదా స్వభావాన్ని లేదా స్థలం / రపదేశాన్ని మార్చుకోవచ్చు.

TSBIE

6) **నష్ట భయాల పంపిణీ:** సంస్థ నష్టాలను అందరు భాగస్తులు సమానంగా గాని లేదా అంగీకరించిన నిష్పత్తిలో గాని పంచుకుంటారు సొంత వ్యాపారంతో పోలిస్తే ఒక్కొక్క భాగస్తుని నిష్టభయ భారం తక్కువగా ఉంటుంది.
7) **అధిక శ్రద్ధ:** భాగస్తులందరూ లాభనష్టాలను పంచుకోవడం వలన అందరు భాగస్తులు వ్యాపార కార్యకలాపాలను అధిక శ్రద్ధతో నిర్వహిస్తారు.
8) **కొంతమంది ఆసక్తుల పరిరక్షణ:** ప్రతి భాగస్తుని హక్కులు, వారి అసక్తులు పూర్తిగా కాపాడబడతాయి. ఏదైనా నిర్ణయింపట్ల ఒక భాగస్తుడు అసంతృప్తిగా ఉన్నట్లయితే, అతను సంస్థ రద్దు కోరవచ్చు లేదా సంస్థ నుండి వైదొలగవచ్చు.
9) **రహస్యాలు:** వ్యాపార రహస్యాలు భాగస్తులకు మాత్రమే తెలిసి ఉంటాయి. బయటి వ్యక్తులకు వెల్లడి చేయవలసిన అవసరం ఉండదు. అందువల్ల వ్యాపార రహస్యాలు కాపాడబతాయి.
10) **అధిక రుణ విశ్వసనీయత:** భాగస్తులు మార్కెట్‌లో మంచి సంబంధాలను కలిగి ఉంటారు. రుణాలు తీసుకొనేటప్పుడు ఆర్థిక సంస్థలకు ఎక్కువ సెక్యూరిటిలను అందిస్తారు. వారి రుణభాద్యత అపరిమితం కావడం వల్ల వారు ఎక్కువ నిధులను సేకరించగలుగుతారు.

భాగస్వామ్య సంస్థ పరిమితులు / లోపాలు

1. **అపరిమిత రుణ బాధ్యత:** భాగస్తుల రుణ బాధ్యత అపరిమితం. సంస్థ అప్పును తీర్చే విషయంలో వ్యక్తిగతంగా బాధ్యులవటం వలన వ్యక్తిగత ఆస్తులు కూడా సంస్థ అప్పులు చెల్లించటానికి ఉపయోగించవచ్చు.
2. **అస్థిరత్వం:** భాగస్తులలో ఎవరు మరణించినా, దివాలా తీసినా, అశక్తుడైనా లేదా వైదొలగినా భాగస్వామ్యం రద్దు అవుతుంది.
3. **పరిమిత మూలధనం:** జాయింట్ స్టాక్ కంపనీతో పోల్చితే భాగస్వామ్య సంస్థ మూలధనం / నిధులు సేకరించే శక్తి తక్కువ, ఎందుకంటే గరిష్టంగా 20 మందికి మించి భాగస్తులు ఉండరు.
4. **ఉద్దేశిత అధికార భారం:** ఒక భాగస్తుడు తన చర్యల ద్వారా భాగస్వామ్య వ్యాపారానికి భాద్యునిగా చేయవచ్చు అవిశ్వాస భాగస్తుని చర్యల వలన భాగస్వామ్య సంస్థ ఇబ్బందులపాలు కావచ్చును.
5. **వాటా బదిలీ లేదు:** ఒక భాగస్తుడు తన వాటాను ఇతర భాగస్తులకు గాని, బయటి వ్యక్తులకు గాని బదిలి చేయడానికి వీలుండదు. కేవలం భాగస్వామ్యాన్ని రద్దుపరచడం మాత్రమే సాధ్యపడుతుంది.
6. **తగాదాలకు అవకాశం:** ప్రతి భాగస్తునికి నిర్వహణలో ఏ విషయంపైననైనా, ఏ సమయంలోనైనా తన అభిప్రాయాన్ని వెల్లడించటం వలన కొన్నిసార్లు భాగస్తుల మధ్య తగాదాలు ఏర్పడవచ్చు.
7. **ప్రజలకు విశ్వాసం లేకపోవడం:** భాగస్వామ్య సంస్థ ఖాతాలను బయటకు వెల్లడిచేయకపోవడం వల్ల సంస్థ వాస్తవ ఆర్థిక స్థితి తెలియదు అందువల్ల భాగస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం ఉండదు.
8. **నిర్ణయాలలో జాప్యం:** అందరు భాగస్తుల అనుమతితో అన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం వల్ల నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో జాప్యం (ఆలస్యం) జరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఒక ప్రత్యేక నిర్ణయం పట్ల అందరు భాగస్తులను ఒప్పించడం కష్టంగా మారవచ్చు.

❋❋❋❋❋

TSBIE

యూనిట్ **3**

కంపెనీ చట్టం 2013 ప్రకారం కంపెనీ స్థాపన

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. చిన్న కంపెనీ

జ. కంపెనీ వాటా మూలధనం రూ. 50 లక్షలకు మించని, పబ్లిక్ కంపెనీ కాని కంపెనీలను చిన్న కంపెనీ అంటారు.

2. ప్రభుత్వ కంపెనీ

జ. కంపెనీ యొక్క మొత్తం చెల్లించిన వాటా మూలధనంలో 51 శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వంకానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ సమకూర్చినపుడు ఆ కంపెనీని ప్రభుత్వ కంపెనీ అంటారు.

3. హోల్డింగ్ కంపెనీ

జ. ఒక కకంపెనీ వేరొక కంపెనీలో సగానికికంటే ఎక్కువ వాటా మూలధనాన్ని కలిగి ఉండి, ఆ కంపెనీ యొక్క నిర్వహణను నియంత్రించే విధంగా ఉన్నప్పుడు దానిని హోల్డింగ్ కంపెనీ అంటారు.

ESSAY ANSWER TYPE QUESTIONS (10 MARKS)

1. జాయింట్ స్టాక్ కంపెనీ నిర్వచించండి. జాయింట్ స్టాక్ కంపెనీ లక్షనాలను వివరించండి.

జ. కంపెనీల చట్టం 2013 ప్రకారం 'ఏదైనా ఒక సంస్థ కంపెనీ చట్టం 2013 లేదా అంతకు పూర్వం ఇతర ఏ కంపెనీ చట్టం క్రింద నమోదు చేయబడిన దానిని కంపెనీ" అని అంటారు.

లక్షణాలు

1) **చట్టం సృష్టించిన కల్పిత వ్యక్తి:** కంపెనీ అనేది చట్టం ద్వారా సృష్టించబడిన కంటికి కనిపించని కృత్రిమ వ్యక్తి.
2) **ప్రత్యేక న్యాయసత్వం:** కంపెనీని నమోదు చేయగానే దానికి ప్రత్యేకమైన న్యాయపరమైన వ్యక్తిత్వం లభిస్తుంది. అంటే కంపెనీ వేరు, కంపెనీలోని సభ్యులువ ఏరు.
3) **స్థాపన:** జాయింట్ స్టాక్ కంపెనీ స్థాపనకు పలు రకాలు ముఖ్యమైన పత్రాలను తయారు చేయడంతో పాటు అనేక చట్టపరమైన నిబంధనలను, షరతులను పూర్తి చేయవలసి ఉంటుంది. భారత కంపెనీల చట్టం 2013 ప్రకారం తప్పకుండా నమోదు చేయాలి.
4) **అధికార ముద్ర:** కంపెనీకి భౌతికమైన ఆకారం లేదు. అందువల్ల సహజమైన వ్యక్తి లాగా డైరెక్టర్ల బోర్డు ద్వారా వ్యవహరిస్తుంది. కంపెనీ ఒప్పందాలను కుదుర్చుకున్నపుడు అన్ని ముఖ్యమైన పత్రాల మీద సంతకానికి బదులు కంపెనీ అధికార ముద్ర ముద్రించి ఇద్దరు డైరెక్టర్లు సాక్షి సంతకాలు చేయాలి.
5) **పారంపర్యాధికారం:** కంపెనీ శాశ్వతమైనది. సభ్యులలో ఎవరైనా మరణించిన, దివాల తీసినా కంపెనీ మాత్రం

TSBIE

నిరాటంకంగా కొనసాగుతుంది. కంపెనీని మూసివేయాలి అంటే చట్టం ద్వారానే సాధ్యమవుతుంది.

6) **సభ్యుల రుణ బాధ్యత పరిమితం:** కంపెనీ పేరు కంపెనీ సభ్యుల పేరు అందువల్ల కంపెనీ తాను చేసిన అప్పులకు తానే బాధ్యత వహిస్తుంది. కావున వాటాదారులు రుణబాధ్యత వారు తీసుకున్న వాటాల విలువకు పరిమితమై ఉంటుంది.

7) **వాటాల బదిలీ:** పబ్లిక్ కంపెనీలో వాటాదారులు తమ వాటాలను ఇతరులకు తమకు ఇష్టం వచ్చినప్పుడు బదిలీ చేసుకోవచ్చు.

8) **సభ్యత్వం:** ప్రైవేట్ కంపెనీలోకనీస సభ్యుల సంస్థ 2 , గరిష్ట సభ్యుల సంఖ్య 50. పబ్లిక్ కంపెనీల విషయంలో కనీస సభ్యుల సంఖ్య 7, గరిష్ట సభ్యుల సంఖ్య అపరిమితం.

9) **ప్రజాస్వామ్య నిర్వహణ:** వివిధ వర్గాలకు, ప్రాంతాలకు చెందినవారు కంపెనీకి మూలధనాన్ని సమకూరుస్తారు. నిర్వహణను చేపట్టడానికి వాటాదారులు డైరెక్టర్లను ఎన్నుకొంటారు. ఈ విధంగా కంపెనీ నిర్వహణ ప్రజాస్వామిక సూత్రాలపై ఆధారపడి ఉంటుంది.

10) **శాసనాత్మక నిబంధనలు:** చట్టం ప్రకారం కంపెనీ స్థాపించబడుతుంది. కాబట్టి కంపెనీలు ఎన్నో చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా ఆడిట్ చేయించాలి.

2. ప్రైవేట్ కంపెనీ, పబ్లిక్ కంపెనీ మధ్యగల వ్యత్యాసాలను తెలపండి.

జ.

అంశం	ప్రైవేట్ కంపెనీ	పబ్లిక్ కంపెనీ
1) కనీస సభ్యుల సంఖ్య	ఇద్దరు (2)	ఏడుగురు (7)
2) గరిష్ఠ సభ్యుల సంఖ్య	యాభై (50)	అపరిమితం
3) కనీస చెల్లించిన మూలధనం	లక్ష (రూ. 1,00,000)	ఐదు లక్షలు (రూ. 5,00,000)
4) గుర్తింపు	కంపెనీ పేరు చివరన "ప్రైవేట్ లిమిటెడ్" అని రాయాలి	కంపెనీ పేరు చివరన "పబ్లిక్ లిమిటెడ్" అని రాయాలి
5) వాటాల బదిలీ	వాటాలను బదిలీ చేయరాదు	వాటాలను బదిలీ చేయవచ్చు
6) ప్రజలకు మూలధనం జారీ	ప్రజలకు వాటాలు జారీ చేయడం ద్వారా మూలధనం సేకరించరాదు	ప్రజలకు వాటాలు జారీ చేయడం ద్వారా మూలధనం సేకరించవచ్చు
7) డైరెక్టర్ల బోర్డు	డైరెక్టర్ల కనీస సంఖ్య ఇద్దరు (2) గరిష్ట సంఖ్య అపరిమితం	డైరెక్టర్ల కనీస సంఖ్య ముగ్గురు (3) గరిష్ట సంఖ్య ఇరవై (20)
8) రుణాలు సేకరణ	డైరెక్టర్లు రుణాలు పొందవచ్చు	డైరెక్టర్లు రుణాలు పొందరాదు
9) కోరం	సమావేశానికి కనీసం ఇద్దరు (2) సభ్యులు మాజరు కావాలి	సమావేశానికి కనీసం ఐదుగురు (5) సభ్యులు హాజరు కావాలి
10) అర్హత వాటాలు	డైరెక్టర్లు అర్హత వాటాలు పొందనవసరం లేదు	డైరెక్టర్లు తప్పనిసరిగా అర్మత వాటాలు తీసుకోవాలి.

TSBIE

కంపెనీ స్థాపన

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. వ్యవస్థాపకుడు

జ. కంపెనీ ఆవిర్భావానికి కావలసిన ప్రాథమిక చర్యలను పూర్తి చేసే వ్యక్తిని వ్యవస్థాపకుడు అంటారు.

2. వృత్తిరీత్యా వ్యవస్థాపకుడు

జ. మీరు కంపెనీ స్థాపనకు ప్రత్యేక ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. వ్యవస్థాపన తమ పూర్తికాల వృత్తిగా నిర్వహిస్తారు.

3. మూలధన సమీకరణ

జ. పబ్లిక్ కంపెనీ మూలధనాన్ని సేకరించడానికి ప్రజలకు వాటాలు మరియు డిబెంచర్లను జారీ చేస్తుంది.

SHORT ANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. వ్యవస్థాపకుడి విధులు ఏమిటి?

జ. కంపెనీ స్థాఫనకు పూనుకొనే వ్యక్తిని వ్యవస్థాపకుడు అంటారు. ఒక సంస్థ స్థాపనకు కావలసిన డబ్బు, ముడి పదార్థాలు, శ్రామికులు, యంత్రాలను సమీకరించి దాని నిర్మాణం చేపడతాడు.

విధులు

1) వ్యవస్థాపకుడు వ్యాపార ఆలోచన చేస్తాడు. ఏ వ్యాపారం ఎక్కడ ఎప్పుడు మొదలు పెట్టాలి అనే ఆలోచన చేస్తాడు.
2) వ్యవస్థాపకుడు వ్యాపార భవిష్యత్తు, దాని స్థితి గతుల గురించి ప్రాథమిక పరిశోధన చేస్తాడు.
3) వ్యాపార బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి డైరెక్టర్లు, మేనేజర్లను నియమిస్తాడు.
4) కంపెనీ నమోదుకు సంబంధించిన ముఖ్య పత్రాలను తయారు చేస్తాడు.
5) కంపెనీని నిర్వహించడానికి కావలసిన మూలధనాన్ని సమీకరిస్తాడు.
6) కంపెనీకి కావలసిన ఆస్తుల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాలను కుదుర్చుకుంటాడు.

TSBIE

వ్యాపార ప్రారంభం

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. కనీసపు చందా

జ. పబ్లిక్ కంపెనీ జారీ చేసిన మొత్తం మూలధనంలో వ్యాపారం ప్రారంభించడానికి కావలసిన కనీస మూలధనాన్ని కనీసపు చందా అంటారు. జారీ చేయబడిన మూలధనంలో కనీస మూలధనం 90 శాతంగా ఉంటుంది.

ESSAY ANSWER TYPE QUESTIONS (10 MARKS)

1. సంస్థాపన పత్రం అంటే ఏమిటి? వాటిలోని క్లాజులను వివరించండి.

జ. కంపెనీల చట్టం 2018 సెక్షన్ 2(56) ప్రకారం సంస్థాపన పత్రం కంపెనీ నమోదు సమయంలో సమర్పించవలసిన అతి ముఖ్యమైన పత్రం. ఇది కంపెనీకి రాజ్యాంగం వంటిది. కంపెనీ ధ్యేయాలను, పరిధిని, బయటి వారిలో ఉన్న సంబంధాలను ఇది నిర్వచిస్తుంది. సంస్థాపన పత్రం కొన్ని క్లాజులుగా విభజించబడి ఉంటుంది.

క్లాజులు

1) **నామధేయపు క్లాజు సెక్షన్ 4(1)(ఎ) :** కంపెనీకి చట్టపరమైన అస్తిత్వం ఉంది. అందువల్ల దానికి ఒక ప్రత్యేకమైన పేరు అవసరం. ఈ క్లాజులో కంపెనీ పేరును సూచిస్తారు. కంపెనీకి నిర్ణయించిన పేరు ఉనికిలో ఉన్న పేర్లఉ, రాజులు, రాణులు, ప్రభుత్వ సంస్థల పేర్లను పోలి ఉండరాదు. పబ్లిక్ కంపెనీ అయితే 'లిమిఎటడ్' అని, ప్రైవట్‌కంపెనీ అయితే 'ప్రైవేట్ లిమిటెడ్' అని పేరు చివర రాయాలి.
2) **కార్యాలయపు క్లాజు సెక్షన్ 4(1)(బి):** కంపెనీ కార్యాలయం ఉన్న ప్రదేశం, చిరునామాలను ఈ క్లాజులో రాయాలి. కంపెనీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి కార్యాలయం చిరునామా చాలా అవసరం. ఒకవేళ కంపెనీ నమోదు తేదీ నాటికి కార్యాలయం ప్రదేశం నిర్ధారణ కాకపోతే, నమోదైన 30 రోజుల లోపు చిరునామా రిజిస్ట్రార్‌కు తెలియచేయాలి.
3) **ధ్యేయాల క్లాజు సెక్షన్ 4(1) (సి):** ఈ క్లాజు కంపెనీ కార్యకలాపాల పరిధిని, అధికారాలను సూచిస్తుంది. కంపెనీని స్థాపించిన ధ్యేయం, వ్యాపార స్వభావం ఈ క్లాజులో తెలియచేస్తారు. అందువ్ల ఈ క్లాజు చాలా ముఖ్యమైనది.
4) **రుణ బాధ్యత క్లాజు సెక్షన్ 4(1) (డి):** ఈ క్లాజు వాటాదారుల రుణ బాధ్యత స్వభావాన్ని తెలియచేస్తుంది. వాటాదారుల రుణ బాధ్యత వారు చెల్లించిన వాటాల మొత్తానికి పరిమితమని తెలుపుతుంది. కంపెనీ సభ్యులు వారు తీసుకున్న వాటాలను మించి రుణ బాధ్యత కలిగి ఉండరు.
5) **మూలధన క్లాజు సెక్షన్ 4(1) (ఇ):** ఈ క్లాజు మూలధన స్వరూపాన్ని వివరిస్తుంది. మూలధనం ఎన్ని రకాల వాటాలుగా విభజించడం జరిగింది. ఆధిక్యపు, ఈక్విటీ వాటాల యొక్క సంఖ్య, వాటి విలువ, వాటాదారుల హక్కులను వివరిస్తుంది.
6) **వ్యవస్థాపక, చందాల క్లాజు సెక్షన్ 13(4) (ఇ):** ఈక్లాజులో సంస్థాపన పత్రంపై సంతకం చేసిన వారి పేర్లు, చిరునామాలు, వృత్తి మొదలైనవి ఉంటాయి. సాక్షులు సంతకాలు చేయాలి. వారంతా కలిసికట్టుగా వ్యాపారం చేస్తామని ప్రకటించాలి.

TSBIE

ESSAY ANSWER TYPE QUESTIONS (10 MARKS)

1. పరిచయ పత్రం అంటే ఏమిటి? దానిలోని అంశాలను వివరించండి.

జ. పబ్లిక్ కంపెనీ మూలధనాన్ని సమకూర్చుకోవడానికి తమ వాటాలలో, డిబెంచర్లలో పెట్టుబడి పెట్టమని ప్రజలను ఆహ్వానిస్తూ జారీ చేసే పత్రాన్ని పరిచయ పత్రం అంటారు.

కంపెనీల చట్టం 2013, సెక్షన్ 26 ప్రకారం పరిచయ పత్రంలోని అంశాలు:

1) కంపెనీ పేరు, పూర్తి చిరునామా
2) సంస్థాపన పత్రం మీద సంతకం చేసినవారి పేర్లు, వృత్తి నియమాలు, వారు తీసుకున్న వాటాల సంఖ్య.
3) బోర్డు ఆఫ్ డైరెక్టర్లు – వారి పేర్లు, చిరునామా, వృత్తి వివరాలు
4) వ్యవస్థాపకులు నిర్ణయించిన కనీసపు చందా మొత్తం.
5) ఏదైనా ఆస్తి కొనుగోలు చేస్తే దాని వివరాలు
6) మూలధన వివరాలు – జారీ చేసిన మూలధనం వాటాల వివరాలు
7) రిజర్వులు మరియు మిగుళ్ళ వివరాలు
8) ప్రాథమిక ఖర్చుల వివరాలు

9) లెక్కల తనిఖీదారు (ఆడిటర్స్) పేర్లు, చిరునామాలు

10) వాటాదారుల సమస్యలు పరిష్కరించబడే విధానం.

2. సంస్థాపన పత్రం మరియు నియమావళి మధ్య వ్యత్యాసాలను చర్చించండి.

జ.

అంశం	సంస్థాపన పత్రం	నియమావళి
1) పరిధి	ఈ పత్రం కంపెనీకి రాజ్యాంగం వంటిది. దీని పరిధిలోనే కంపెనీ వ్యవహరించాలి.	నియమావళి కంపెనీ రోజువారీ పరిపాలనకు ఇది సంస్థాపన పత్రానికి లోబడి ఉంటుంది.
2) ఆవశ్యకత	ప్రతి కంపెనీ ఈ పత్రాన్ని తప్పనిసరిగా తయారుచేసి రిజిస్ట్రారుకు నమోదు చేయాలి.	పబ్లిక్ కంపెనీ తప్పనిసరిగా నియమావళి తయారు చేయనవసరం లేదు.
3) సంబంధం	ఈ పత్రం కంపెనీకి, బయటి ప్రపంచానికి మధ్య గల సంబంధాన్ని తెలుపుతుంది.	ఈ పత్రం కంపెనీకి, దాని వాటాదారులకు మధ్య గల సంబంధాన్ని తెలుపుతుంది.
4) మార్పు	సంస్థాపన పత్రాన్ని మార్చడం అంత సులభం కాదు	వాటాదారుల సమావేశంలో ప్రత్యేక తీర్మానం ద్వారా నియమావళిని మార్చవచ్చు.
5) ఒప్పందం	ఇది చట్టానికి మాత్రమే లోబడి ఉంటుంది.	ఇది చట్టానికి, సంస్థాపన పత్రానికి రెండింటికీ లోబడి ఉంటుంది.

❊❊❊❊❊

TSBIE

యూనిట్ 4

వ్యాపార విత్తం - మూలాధారాలు

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. వ్యాపార విత్తం అంటే ఏమిటి?

జ. ఒక వ్యాపార సంస్థ తమ లక్ష్యాలను సాధించడానికి, వ్యాపార కార్యకలాపాల నియంత్రణ, నిర్వహణకు అవసరమైన విత్తాన్ని వ్యాపార విత్తం అంటారు.

2. నిర్వహణ మూలధనం అంటే ఏమిటి?

జ. వ్యాపార సంస్థ రోజువారీ వివిధ రకాల ఖర్చులను చెల్లించడానికి అవసరమైన మూలధనాన్ని నిర్వహణ మూలధనం అంటారు.

3. డిబెంచర్లు అంటే ఏమిటి?

జ. వ్యాపార సంస్థ తీసుకున్న అప్పుకు గుర్తుగా దానిని భవిష్యత్తులో నిర్ణీత తేదీన తిరిగి చెల్లించడానికి భాద్యత వహిస్తూ జారీచేసే పత్రాన్ని డిబెంచర్ అంటారు.

4. నిలిపి ఉంచిన ఆర్జనలు అంటే ఏమిటి?

జ. సాధారణంగా ఒక కంపెనీ తాను ఆర్జించిన లాభాలనంతటిని వాటాదారులకు డివిడెండ్లుగా పంచిపెట్టదు. భవిష్యత్ అవసరాల నిమిత్తం ఈ నికర ఆదాయంలో కొంత భాగాన్ని వ్యాపారంలోనే వేరుగా ఉంచి పెడుతుంది. దీనినే నిలిపి ఉంచిన ఆర్జనలు అంటారు.

SHORT ANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. విత్త మూలాధారంగా ఈక్విటీ వాటాలకు ఉన్న ప్రయోజనాలు, పరిమితులు ఏమిటి?

జ. **ప్రయోజనాలు:**

1) ఈక్విటీ వాటాలపై స్థిరమైన రేటు ప్రకారం డివిడెంట్ చెల్లించవలసిన అవసరం లేదు.
2) కంపెనీ ఆస్తులపై ఎలాంటి తాకట్టు లేకుండా ఈక్విటీ వాటాలను జారీచేయవచ్చు.
3) ఈక్విటీ వాటాల జారీ ద్వారా సమకూరిన మూలధనం కంపెనికి శాశ్వతమైనది కంపెనీ పరిసమాప్తి సమయంలో దీన్ని చెల్లించనక్కరలేదు.
4) ఈక్విటీ వాటాదారులు కంపెనీకి నిజమైన యజమానులు. వీరికి ఉన్న ఓటు హక్కు ద్వారా కంపెనిని నిర్వహించే అధికారాన్ని కలిగి ఉంటారు.
5) లాభాలు వచ్చినప్పుడు ఈక్విటీ వాటాదారులు ఎక్కువ డివిడెండ్లు పొంది ఎక్కువగా లాభపడతారు.

TSBIE

పరిమితులు:

1) స్థిరమైన, నిలకడ ఉన్న ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులు అంతగా నిలకడలేని, అస్థిరమైన ప్రతిఫలాన్నిచ్చే ఈక్విటీ వాటాలతో పెట్టుబడి పెట్టడానికి అంతగా ఇష్టపడరు.
2) ఇతర వనరుల ద్వారా లభించే విత్త సేకరణకు అయ్యే వ్యయం కంటే ఈక్విటీ వాటాల జారీ ద్వారా సేకరించే నిధులకయ్యే వ్యయం ఎక్కువ.
3) ఎక్కువ సంఖ్యలో అదనంగా ఈక్విటీ వాటాలను జారీ చేయడం వల్ల వాటాల సంఖ్యతో పాటు ఓట్ల సంఖ్య కూడా పెరిగి, ప్రస్తుత వాటాదారులకు ఉన్న ఓటింగ్ అధికారం, ఆర్జన తగ్గుతుంది.
4) ఈక్విటీ వాటాలా జారీ ద్వారా నిధుల సేకరణలో ఇమిడి ఉన్న ఎన్నో లాంఛనాలను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం అవసరమవుతుంది.

2. ఈక్విటీ వాటాలకు, ఆధిక్యపు వాటాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలు తెలపండి?

జ.	**ఈక్విటీ వాటాలు**	**ఆధిక్యపు వాటాలు**
1)	జాయింట్ స్టాక్ కంపెనీలు తప్పనిసరిగా ఈక్విటీ వాటాలను జారీ చేయాలి.	1) ఆధిక్యపు వాటాల జారీ తప్పనిసరి కాదు
2)	ఆధిక్యపు వాటాల మీద డివిడెండ్ చెల్లించిన తరువాత ఈక్విటీ వాటాలపై డివిడెండ్ చెల్లిస్తారు	2) ఈక్విటీ వాటాదారుల కంటే ముందే వీరికి డివిడెండ్ చెల్లిస్తారు.
3)	ఈక్విటీ వాటాలపై డివిడెండ్ రేటు స్థిరంగా ఉండదు	3) ఆధిక్యపు వాటాలపై డివిడెండ్ రేటు స్థిరంగా ఉంటుంది.
4)	కంపెనీ పరిసమాప్తి చెందినప్పుడు ఆధిక్యపు వాటా మూలధనాన్ని చెల్లించిన తర్వాత ఈక్విటీ మూలధనాన్ని చెల్లిస్తారు	4) కంపెనీ పరిసమాప్తి చెందినప్పుడు ఈక్విటీ మూలధనం కంటే ముందుగా ఈ మూలధనాన్ని చెల్లిస్తారు.
5)	ఈక్విటీ వాటాదారులు సంపూర్ణ ఓటుహక్కు కలిగిన నిజమైన యజమానులు	5) ఆధిక్యపు వాటాదారులకు ఓటు హక్కు ఉండదు.
6)	ఆధిక్యపు వాటాలతో పోలిస్తే ఈ వాటాలకు నష్టభయం ఎక్కువ	6) ఈక్విటి వాటాలతో పోల్చినప్పుడు ఈ వాటాలకు నష్టభయం తక్కువ.
7)	ఈ వాటాల విషయంలో స్పెక్యులేషన్‌కు అవకాశం ఉంది.	7) స్పెక్యులేషన్‌కు అవకాశం లేదు

3. వాటాలకు, డిబెంచర్లకు మధ్య ఉన్న తేడాలను తెలపండి?

జ.	**వాటాలు**	**డిబెంచర్లు**
1)	వాటాలు యాజమాన్యపు మూలధనంలో ఒక భాగం	1) తీసుకున్న అప్పుకు డెబెంచర్ ఒక సాక్ష్యంగా ఉంటుంది
2)	వాటాదారులకు వాటాలపై డివిడెండ్ చెల్లిస్తారు.	2) డిబెంచర్లపై డిబెంచర్‌దార్లకు వడ్డీ చెల్లిస్తారు.
3)	విభాజనీయ లాభాలపై చెల్లించవలసిన డివిడెండ్ రేటు డైరెక్టర్ల బోర్డు నిర్ణయించిన విధంగా మారుతుంటుంది.	3) లాభనష్టాలతో ప్రమేయం లేకుండా డిబెంచర్లపై ఒక స్థిరమైన రేటు ప్రకారం వడ్డీ చెల్లిస్తారు.

TSBIE

4) వాటాదారులకు ఓటు హక్కు ఉంటుంది.	4) డిబెంచరుదారులు కేవలం కంపెనీకి రుణదాతలు మాత్రమే
5) కంపెనీ తన జీవిత కాలంలో వాటాలను విమోచనం చేయనవసరం లేదు	5) ఒక నిర్ధిష్టకాలం తరవాత డిబెంచర్లను విమోచనం చేయవలసే ఉంటుంది.
6) కంపెనీ పరిసమాప్తి చెందినపుడు బయటివారికి అప్పులను అన్నింటినీ చెల్లించిన తర్వాత వాటా మూలధనాన్ని చెల్లిస్తారు.	6) వాటా మూలధనం కంటే ముందుగానే డిబెంచర్‌దారులకు చెల్లించవలసి ఉంటుంది.

ESSAY ANSWER TYPE QUESTIONS (10 MARKS)

1. వ్యాపార విత్తం అంటే ఏమిటి? ఒక వ్యాపార సంస్థలో దీని అవసరాన్ని ప్రాముఖ్యాన్ని వివరించండి?

జ. **వ్యాపార విత్తం:** ఒక వ్యాపార సంస్థ తమ లక్ష్యాలను సాధించడానికి వ్యాపార కార్యకలాపాల నియంత్రణ, నిర్వహణకు అవసరమైన విత్తాన్ని 'వ్యాపార విత్తం' అంటారు.

వ్యాపార విత్తం ఆవశ్యకాలను ఈ క్రింది విధంగా వివరించడం జరిగింది.

1) **వ్యాపారం యొక్క స్థిర మూలధన అవసరాలను తీర్చడం కోసం:** వ్యాపార సంస్థ స్థిరాస్తులను అంటే, భూమి, భవనాలు, ప్లాంటు, యంత్రాలు, ఫర్నిచర్, మొదలైనవి కొనుగోలు చేయడం కోసం విత్తం అవసరమవుతుంది.
2) **నిర్వహణ మూలధన అవసరాల కోసం:** ప్రస్తుత ఆస్తులను కలిగి ఉండటానికి అంటే సరుకు కొనుగోలు, వేతనాల చెల్లింపులు, రవాణా ఖర్చులు మొదలైన అవసరాల కోసం విత్తం అవసరమవుతుంది.
3) **వ్యాపార వృద్ధి మరియు విస్తరణకు:** వ్యాపారాన్ని వృద్ధి చేయటానికి మరియు విస్తరణకు ఉత్పత్తి పెంచడం కోసం, అదనపు యంత్రాల కొనుగోలు కోసం, పరిశోధన, అభివృద్ధి చేపట్టడం కోసం వ్యాపార విత్తం చాలా అవసరం.
4) **నూతన రంగంలోకి ప్రవేశించడం కోసం:** ప్రస్తుత ఉన్నా వ్యాపారం కాకుండా ఇతర రంగాలలోకి ప్రవేశించటం కోసం విత్తం అవసరం. ఉదాహరణకి ఐటిసి సంస్థ పొగాకు సంబంధించిన వ్యాపారం కాకుండా హోటల్ రంగంలోకి ప్రవేశించటం.
5) **మనుగడ కోసం:** సంస్థ తాను చేపట్టిన వివిధ కార్యక్రమాలను కొనసాగించటం కోసం 'విత్తం' అవసరం.
6) అప్పులు చెల్లించటం కోసం: సంస్థ తన భాద్యతలను అంటే దీర్ఘకాలిక, స్వల్ప కాలిక అప్పులను చెల్లించడం కోసం 'విత్తం' అవసరం.
7) **ఖర్చులను చెల్లించటం కోసం:** వివిధ ఖర్చులు అంటే జీతాలు, వేతనాలు, పన్నులు, వ్యాపార ప్రకటనలు మరియుఅ ద్దె మొదలైన ఖర్చులను చెల్లించటం కోసం సంస్థలకు విత్తం అవసరం.

2. వివిధ విత్త వనరుల ఎంపికను ప్రభావితం చేసే అంశాలను పేర్కొనండి?

జ. **వివిధ విత్త వనరులను ప్రభావితం చేసే అంశాలు:**

1) **వ్యయం:** వ్యయం రెండు విధాలుగా ఉంటుంది. అవి నిధుల సేకరణకు, నిధులను ఉపయోగించినప్పుడు అయ్యే వ్యయాలు. అందువల్ల ఒక సంస్థ విత్త వనరులను ఎంపిక చేసేటప్పుడు ఈ రెండు వ్యయాలను లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది.
2) **ఆర్థిక పటిష్ఠత, కార్యకలాపాల స్థిరత్వం:** సంస్థ ఆర్థిక పటిష్ఠత కూడా నిధుల సేకరణలో కీలకమైంది. నిధుల ఎంపికలో వ్యాపార సంస్థ ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్నప్పుడే తీసుకున్న రుణాలను వడ్డీతో సహా చెల్లించగలదు.

TSBIE

3) **వ్యాపార సంస్థ రకం, న్యాయాత్మక స్థితి:** ఒక వ్యాపార సంస్థ తరహా, హోదా నిధుల సేకరణ విధానాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదా: ఒక భాగస్వామ్య సంస్థ నాటోలను జారీచేయడం ద్వారా నిధులను సేకరించలేదు. అదే కంపెనీ చేయగలదు.

4) **ఆవశ్యకత, కాలపరిమితి:** ఒక సంస్థ తనకు ఎంత కాలానికి నిధులు అవసరమౌతాయో ముందుగానే అంచనా వేయగలగాలి.

5) **నష్ట భయం:** వ్యాపార సంస్థ తనకు అందుబాటులో ఉన్న ప్రతి విత్త వనరును నష్టభయం దృష్ట్యా పరిశీలించాలి. ఉదాహరణకు ఈక్విటి వాటాల ద్వారా మూలధన నిధుల సేకరణకు ఉండే నష్టబయం చాలా తక్కువ.

6) **నియంత్రణ:** ఒక ప్రత్యేక నిధుల మూలాధారం సంస్థ నిర్వహణపై పట్టు ఉన్న యాజమాన్య అధికారాన్ని ప్రభావితం చేయవచ్చు. ఈక్విటీ వాటాల జారీ సంస్థ నియంత్రణాధికారాన్ని పలుచన చేస్తుంది. ఎందుకంటే వీరు ఓటింగ్ హక్కు ద్వారా సంస్థ ఆస్తులపై నియంత్రణ కలిగి ఉంటారు.

7) **ఆర్థిక పటిష్టతపై ప్రభావం :** వ్యాపారసంస్థ కొన్ని రకాల విత్త వనరులపై ఆధారపడినప్పుడు మార్కెట్‌లో ఆ సంస్థ ఆర్థిక పటిష్టత పై ప్రభావం చూపవచ్చు. ఉదాహరణకు హామీ ఉన్న డిబెంచర్లను జారీ చేసినప్పుడు హామీలేని రుణదాతలకు కంపెనీపట్ల ఆసక్తి సన్నగిల్లటం.

8) **సరళత, సౌలభ్యం:** నిధుల ఎంపికను నిర్ణయించే అంశాలలో మరొక అంశం నిధులను పొందడంలో ఉన్న సరళత్వం, సౌలభ్యం అని చెప్పవచ్చు. ఉదాహరణకు బ్యాంకులు, విత్త సంస్థల నుంచి రుణాలు పొందడానికి పాటించాల్సిన నియమాలు ఎక్కువగా ఉంటాయి.

9) **పన్ను ప్రయోజనాలు:** ఆధిక్యపు వాటాలపై డివిడెంటు పన్ను నుంచి మినహాయించలేం. అయితే డిబెంచర్లపై వడ్డీ చెల్లింపును పన్ను నుంచి మినహాయించవచ్చు. అందువల్ల అయా వ్యాపార సంస్థలు పన్నువల్ల ప్రయోజనాల దృష్ట్యా విత్త వనరులను ఎంపిక చేసుకోవలిసి ఉంటుంది.

❋❋❋❋❋

TSBIE

యూనిట్ **5**

సూక్ష్మ, చిన్న మధ్యతరహా సంస్థలు మరియు బహుళ జాతి సంస్థలు - e-వ్యాపారం

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. సేవా సంస్థ అనగానేమి?

జ. సేవలను చేయటంలో లేదా అందించడంలో నిమగ్నమైన సంస్థలను సేవా సంస్థలు అంటారు.

2. ప్రపంచీకరణ అనగానేమి?

జ. ప్రపంచీకరణ అంటే, ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశం వరకు మారుతున్న వనరులను (మూలధనం, శ్రామికులు, వ్యవస్థాపక, మేథోసంపద) కలుపుకుంటూ, పెరుగుతున్న మార్కెట్‌లను, ఉత్పత్తులను అనుసంధానం చేయటం.

3. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI) అనగానేమి?

జ. ఒక దేశంలో ఉత్పత్తులను మరొక దేశానికి సంబంధించిన సంస్థ నియంత్రించడాన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అంటారు.

4. బహుల జాతి సంస్థలు అనగానేమి?

జ. ఏదైనా సంస్థ తమ ఉత్పత్తి కార్యకలాపాలను స్వదేశంతోపాటు, ఇతర దేశాలకు విస్తరింపచేస్తే అలాంటి సంస్థను బహుళ జాతి సంస్థ అంటారు.

5. E-వ్యాపారం అనగానేమి?

జ. వ్యాపార కార్యకలాపాల నిర్వహణను అంటే వస్తువుల రూపకల్పన, సప్లయ్ చెయిన్ నిర్వహణ, వ్యవహారాల నిర్వహణ, మార్కెటింగ్ మరియు ఇతర సేలను వివిధ ఆసక్తిదారులకు ఎలక్ట్రానిక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అందించడమే E-వ్యాపారం.

6. E-బ్యాంకింగ్ అనగానేమి?

జ. ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ముఖ్యముగా ఇంటర్‌నెట్, మొబైల్ ఫోను ద్వారా బాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించడాన్ని E-బ్యాంకింగ్ అంటారు.

7. E-వాణిజ్యం అనగానేమి?

జ. కంప్యూటర్ అనుసంధారిత సాధనాల ద్వారా వస్తుసేవల కొనుగోలు, అమ్మకాల ప్రక్రియను E-వాణిజ్యము అంటారు.

TSBIE

SHORT ANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. భారతదేశంలో MSME లు ఎదుర్కొనే సమస్యలను వివరించండి.

జ. మన దేశంలోని MSME లు ఎదుర్కొంటున్న సమస్యలను క్రింద చర్చించడం జరిగింది.

1. **బ్యాంకుల నుంచి తగినంత ఋణ సదుపాయం లేకపోవడం:**బ్యాంకులు MSME లకు తగినంత రుణాలు మంజూరు చేయడానికి ముందుకు రావడం లేదు. ఒకవేళ ఋణం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఈ ఋణాల మంజూరీకు చాలా సమయం పడుతుంది.
2. **బహుళ జాతి సంస్థల నుండి పోటీ:** ప్రపంచీకరణ నేపథ్యంలో పెద్ద మొత్తంలో ఉత్పత్తి కార్యకలాపాలు చేపడుతూ వినియోగదారులకు వస్తువులను చాలా తక్కువ ధరలకు అందజేస్తున్న బహుళ జాతి సంస్థల నుండి ఈ MSME లు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయి.
3. **తక్కువ అవస్థాపన సదుపాయాలు:** MSME లు చాలా వృద్ధి చెందుతున్నప్పటికీ వీటి స్థాపనకు మరియు నిర్వహణకు అవసరమయిన వసతులు / సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయి.
4. **అందుబాటులో లేని ముడిసరుకు మరియు ఇతర కారకాలు:** MSME లను స్థాపించడానికి, ముడిసరుకు, నైపుణ్యం గల కార్మిక శక్తి మరియు ఇతర కారకాలు అవసరమైనంతగా మార్కెట్‌లో అందుబాటులో లేకపోవడం ఒక సమస్యగా ఉంది.
5. **ఆధునిక సాంకేతికత లేకపోవడం:** MSME ల వ్యవస్థాపకులకు ఆధనిక సాంకేతికతపై సరియైన పరిజ్ఞానము లేకపోవడం మరియు ఈ సంస్థలు పాత పద్ధతిలో ఉత్పత్తి విధానాలను అవలంబించడం ఒక సమస్యగా పరిగణించవచ్చు.
6. **మార్కెటింగ్ మరియు పంపిణీ మార్గాలు సరిగా లేకపోవడం:** MSME లు బలహీనమైన వ్యాపార ప్రకటనలు మరియు మార్కెటింగ్ మార్గాల వల్ల అమ్మకాలలో వృద్ధిని సాధించలేకపోతున్నాయి తద్వారా లాభాలు పెంచుకోలేకపోతున్నారు.
7. **శిక్షణ మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు లేకపోవడం:** రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు చేపట్టే శిక్షణ మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని అన్ని సంస్థలకు చేరడం లేదు

2. భారతదేశంలో MSME లకు అందించే వివిధ సదుపాయాలను చర్చించండి.

జ. ఇతర సంస్థలతో పోల్చినప్పుడు MSME లు కొన్ని ప్రత్యేకమైన సదుపాయాలను, ప్రయోజనాలను పొందుతున్నాయి.

1. **MSME లు కొన్ని ప్రత్యేక ఉత్పత్తులను చేపట్టడం:** MSMED చట్టం 2006, ప్రకారం కొన్ని ఉత్పత్తులను MSME లు మాత్రమే చేపట్టే రిజర్వేషన్ సదుపాయాన్ని ప్రభుత్వం ఈ సంస్థలకు కల్పించింది.
2. **స్థలం కేటాయింపు:** MSME లను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక మండలాలు (SEZ)లో చిన్న తరహా పరిశ్రమలకు 10 శాతం స్థలాన్ని తప్పనిసరిగా కేటాయించే నిబంధన అమలు చేయుట జరిగింది.
3. **వస్తుసేవలకు తగిన సమయంలోపల చెల్లింపులు జరుగుట:** కొనుగోలుదారులు, ఒక నిర్ణీత సమయం లోపల లకు చెల్లింపులను చేయవలననే నిబంధన MSMED చట్టంలో రూపొందించబడింది.
4. **ప్రభుత్వం నుంచి గట్టి మద్దతు మరియు ప్రోత్సాహము:** ప్రభుత్వం ఈ సంస్థలకు ఋణాలు అందచేయడంలోనూ, మార్కెటింగ్ సహాయము అందించడంలోనూ, శిక్షణా మరియు నైపుణ్య వృద్ధిని అందించడంలోనూ ప్రోత్సాహకాలు ఇస్తూ MSME లను ప్రోత్సహిస్తున్నాయి.

TSBIE

5. **చెల్లింపులో ఆలస్యానికి కొనుగోలుదారు నుంచి వడ్డీ:** ఒకవేళ కొనుగోలదారులు సకాలంలో తాము కొన్ని వస్తుసేవలపై సొమ్ము చెల్లించలేనప్పుడు ఆలస్యమైన కాలానికి MSME లకు వడ్డీ చెల్లించే సదుపాయాన్ని ఈ చట్టం ద్వారా అందించారు.
6. **వివాదాల సూచన:** MSME లు వస్తు, సేవలు అందించినందుకు చెల్లించవలసిన మొత్తాల పై గానీ, వాటిపై వడ్డీకి సంబంధించి గానీ ఇంక ఏలాంటి వివాదాలకు సంబంధించిన ఏ అంశమైనా కొన్ని సూక్ష్మ, చిన్న తరహా సంస్థల సులభ మండలికి రాజీ నిమిత్తము నివేదించవచ్చు.

3. u ésÂ ä Ä ø ý Ë **MSME లకు అందించే ప్రోత్సాహక చర్యలను తెలపండి.**

జ. భారతీయ రిజర్వు బ్యాంకు ఈ క్రింద సూచించిన చర్యలను చేపట్టాయి.

1. ఉద్యోగులలో, నిర్వాహకులలో, వ్యవస్థాపకులలో నైపుణ్యాల వృద్ధికి చర్యలు, కార్యక్రమాలు చేపడుతున్నాయి.
2. ఈ సంస్థలకు కాలానుగుణంగా, అవసరమైన రుణ సదుపాయాలను అందించడం.
3. ప్రభుత్వం దాని అనుబంధ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు MSME ల ఉత్పత్తులను, సేవలను వాటి ప్రాధాన్యం ఆధారంగా సేకరిస్తాయి.
4. ఈ సంస్థల ప్రోత్సహానికి, అభివృద్ధికి కావలసిన ప్రత్యేకమైన నిధులను ఏర్పరచడం లేదా ప్రభుత్వ నిధులను సమకూర్చడం లాంటి చర్యలు చేపడుతున్నాయి.

4. బహుళజాతి సంస్థల ప్రయోజనాలు తెలపండి.

జ. బహుళ జాతి సంస్థల వల్ల కలిగే ప్రయోజనాలను క్రింద చర్చించడం జరిగింది.

1. **ఆర్థికాభివృద్ధి:** బహుళ జాతి సంస్థలు ఆర్థిక లాభాలు పొందటం కోసం, ఆర్థిక, సాకంఏతిక మరియు ఇతర వనరులను అవసరమైన దేశాలను అందిస్తూ ఉంటాయి.
2. **సాంకేతిక అంతరం:** అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సాంకేతిక అంతరాలను తొలగించటానికి బహుళ జాతి సంస్థల సేవలు చాలా అవసరం.
3. **పారిశ్రామిక వృద్ధి:** స్థానిక ఉత్పత్తిదారులకు వారి అంతర్జాతీయ ఉత్పత్తి మరియు మార్కెటింగ్ నెట్‌వర్క్‌ల ద్వారా ప్రపంచ మార్కెట్‌లలో ప్రవేశించడానికి కావలసిన సహాయ సహకారాలు అందజేస్తాయి.
4. **మార్కెటింగ్ అవకాశాలు:** బహుళ జాతి సంస్థలు చాలా దేవాలలోని మార్కెట్‌లను తమ వస్తువులను సప్లయ్ చేస్తూ ఉంటాయి. ఈ సంస్థలు తమ వస్తువులను, అంతర్జాతీయ స్థాయిలో అమ్మటానికి కావలసిన అన్ని నైపుణ్యాలను కలిగి ఉన్నాయి.
5. **పని సంస్కృతి:** బహుళ జాతి సంస్థలు తమ పనిలో సమర్థత, నైపుణ్యత మరియు పారదర్శకతను పెంపొందించే సంస్కృతిని అవలంబిస్తున్నాయి.
6. **ఎగుమతుల ప్రోత్సాహం:** బహుళ జాతి సంస్థలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు విదేశీ మారక ద్రవ్యం చేకూర్చడానికి చాలా సహాయపడతాయి.

5. E-వ్యాపారం యొక్క నాలుగు లాభాలు ఏమిటి?

జ. E-వ్యాపారం వల్ల కలిగే ప్రయోజనాలు క్రింది విధంగా గుర్తించవచ్చు.

1. **సౌకర్యవంతమైన షాపింగ్:** E-వ్యాపారం వల్ల వినియోగదారులు ఏ ప్రాంతం ఉండైనను, ఏ సమయంలో అయినా, రోజులో 24 గంటలు, సంవత్సరంలోని అన్ని రోజులు వారి సౌలభ్యం మేరకు షాపింగ్ చేసుకోవచ్చును.

TSBIE

2. **విస్తృత ప్రత్యామ్నాయాలు:** E-వ్యాపారం వినియోగదారులకు అనేక ప్రత్యామ్నాయ వస్తువులను సేవలను మరియు అవకాశాలను కల్పిస్తాయి.
3. **ఖర్చులలో పొదుపు:** E-వ్యాపారం వల్ల వస్తువులను సృష్టించటం, ప్రాసెస్ చేయడం, పంపిణీ, స్టోరేజీ , సమాచార సేకరణలాంటి ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు.
4. **పర్యావరణ ఉపయోగాలు:** వినియోగదారులు తమకు కావలసిన వస్తువులను లేదా సేవలను ఇంటర్‌నెట్ ద్వారా తాము పనిచేస్తున్న స్థలం నుంచి లేదా తమ ఇంటి నుండి షాప్‌లకు వెలనవసరం లేకుండానే కొనుగోలు చేయవచ్చును. దీని వలన ట్రాఫిక్ సమస్యలు తగ్గటమే కాకుండా వాయు, ధ్వని కాలుష్యాలు తగ్గుతాయి.

6. 21వ శతాబ్దంలో వ్యాపార సంస్థలకు ఉన్న అవకాశాలను తెలపండి.

జ. 21వ శతాబ్దంలో వ్యాపార సవాళ్ళను క్రింది విధంగా గమనించవచ్చు.

1. **సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (LPG)** : LPG రూపంలో ప్రవేశ పెట్టబడిన ఆర్థిక సంస్కరణలు, భారతదేశంలో వ్యాపార సంస్థలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయి.
2. **భారీ తరహా, విస్తరణ అవకాశాలు:** 21వ శతాబ్దపు వ్యాపార సంస్థలు బారీ తరహా, ఎక్కువ విస్తరణకు అవకాశాలు గల లక్షణాలను కలిగి ఉన్నాయి.
3. **తలసరి ఆదాయంలో పెరుగుదల:** తలసరి ఆదాయం దేశంలోని ప్రజల జీవన ప్రమాణస్థాయిని తెలుపుతుంది. పెరుగుతున్న భారతదేశ తలసరి ఆదాయం వల్ల దేశంలో వ్యాపార అవకాశాలు బాగా పెరగటానికి అవకాశముంటుంది.
4. **మార్కెట్ ఆర్థిక వ్యవస్థలు:** అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులు భారతదేశ మార్కెట్ ఆదాపూర్వక మార్కెట్‌గా రూపొందింది.
5. **E-వాణిజ్య ప్రపంచ మార్కెట్‌కు గేట్‌వే:** ప్రపంచవ్యాప్తంగా వ్యాపార సంస్థలు E-వాణిజ్యం ప్రయోజనాలను గుర్తిస్తున్నాయి. నగదు ప్రవాహంలో పెరుగుదల, ఖాతాదారుల నిలుపుదల, సేవా సంతృప్తి మొదలైనవిE-వాణిజ్యం ద్వారా లభించిన ప్రయోజనాలుగా చెప్పవచ్చు.

*****

TSBIE

యూనిట్ **1**

ఎకౌంటింగ్ పరిచయం

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. అకౌంటింగ్ చక్రం అంటే ఏమిటి?

జ. అకౌంటింగ్ చక్రం అనేది వ్యాపార వ్యవహారాలతో నమోదు చేయడంతో మొదలై ఆర్థిక నివేదికలను తయారు చేయడంతో ముగిసే సంపూర్ణ క్రమం. అందులో చిట్టాతో రాయడం ఆవర్జాతో నమోదు నిల్వలలు తేల్చడం. వర్తకపు ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి ఉంటాయి.

2. అకౌంటింగ్ నిర్వచించండి?

జ. అకౌంటింగ్ అంటే "ఆర్థిక సమాచారాన్ని ఉపయోగించి నిర్ణయాలు తీసుకునే వ్యక్తులకు కావలసిన సమాచారాన్ని గుర్తించి కొలిచి, తెలియజేసే ప్రక్రియ".

3. బుక్ కీపింగ్ అంటే ఏమిటి?

జ. ద్రవ్య సంబంధమైన వ్యాపార లేదా ఆర్థిక వ్యవహారాలను, ఖాతా పుస్తకాలలో నమోదు చేసే ఒక కళగా అభివర్ణించారు.

4. వోచర్ అంటే ఏమిటి?

జ. ఒక వ్యవహారం జరిగిందని అవడానికి ఆధారం లేదా దాన్ని నిర్ధారించే పత్రాన్నే వోచర్ అంటారు. ఇది వ్యవహారపు విలువ మొత్తాన్ని తెలియజేస్తుంది. నగదు రశీదు, ఇన్వాయిస్ మొదలైనవి.

5. ఖాతా అంటే ఏమిటి?

జ. అన్ని వ్యాపార వ్యవహారాలు ప్రత్యేకంగా ఒక చోట రాసి డెబిట్, క్రెడిట్ చూసే పట్టిక ఇది మూడు భాగాలు ఉంటాయి. ఎ) ఖాతా పట్టిక , బి) ఎడమవైపు భాగాన్ని డెబిట్, సి) కుడివైపు భాగాన్ని క్రెడిట్ అని అంటారు.

6. ఆవర్జా అంటే ఏమిటి?

జ. ఆవర్జా అనే ఒక పుస్తకాన్ని నిర్వహిస్తారు. దీనిలో అన్ని ఖతాలు వాస్తవిక, నామయాత్రపు, వ్యక్తిగత ఖతాలు ఉంటాయి. ఖాతాలన్నింటి సేకరించి నిర్వమించేదే ఆవర్జా.

SHORT ANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. ఏవేని 5 అకౌంటింగ్ వల్ల కలిగే లాభాలను తెలపండి?

జ. **అకౌంటింగ్ వల్ల లాభాలు**

1. **శాశ్వతమైన విశ్వసనీయమైన వ్యవహారాల నమోదు:** వ్యాపార సంస్థ ఆర్థిక కార్యకలాపాలను నమోదు చేసి శాశ్వత ప్రాతిపదికన అవసరమైన వ్యక్తులకు విశ్వసనీయమైన సమాచారాన్ని అందిస్తుంది.

TSBIE

2. **నికర వ్యాపార ఫలితాలను తెలపటం:** ఒక నిర్ధిష్టమైన కాలానికి సంస్థ ఆర్జించిన లాభనష్టాలను తెలుసుకోవడానికి ఇది సహాయపడుతుంది.
3. **ఆర్థిక పరిస్థితి నిర్ధారణ:** సంస్థ ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి సహాయపడుతుంది. దీనివల్ల సంస్థలు తమ వనరుల ఆధారంగా భవిష్యత్ వ్యవపార ప్రనాళికలు రూపొందించటంలో సహకరిస్తుంది. ఆస్తి, అప్పుల పట్టి సంస్థ ఆర్థిక స్థితిని తెలిజయజేస్తుంది.
4. **యాజమాన్యానికి సహాయం:** అకౌంటింగ్ వస్తూత్పత్తి వ్యయనిర్ధారణ వస్తువులు సేవల ధరల నిర్ణయం మొదలైన ముఖ్యమైన విషయాలలో యాజమాన్యానికి సహాయపడుతుంది.
5. చట్టపరమైన విషయాలలో అకౌంటింగ్ రికార్డులను ఒక రుజువుగా అంగీకరిస్తారు.

2. ఏవేని 5 అకౌంటింగ్ భావనలు తెలపండి?

జ. 1. **వ్యాపార అనిత్య భావన:** ఈ భావన ప్రకారం వ్యాపార సంస్థను ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉంటుంది. ఈ భావన ప్రకారం వ్యాపార సంస్థను యజమానుల నుంచి లేదా మూలధనమును సమకూర్చిన వాటాదారుల నుంచి వేరు పరచి చూడాలి.

2. **ద్వంద్వ రూప భావన:** ఈ భావన ప్రకారం అన్ని వ్యాపార వ్యవహారాలులోని రెండు అంశాలను నమోదు చేయడం జరుగుతుంది అది ప్రయోజనం పుచ్చుకునే అంశం ప్రయోజనం ఇచ్చే అంశం.
3. **గతిశీల సంస్థ భావన:** ఈ భావన ప్రకారం వ్యాపార సంస్థ పరిసమాప్తి పొందేవరకు దీర్ఘకాలం నిరాటంకంగా కొనసాగుతుందని భావించాలి.
4. **ద్రవ్య కొలమాన భావన:** ఈ భావన ప్రకారం ఏ రూంబీపలో వ్యక్తం చేయగల వ్యాపార వ్యవహారాల మాత్రమే ఖాతా పుస్తకాలలో నమోదు చేయాలి అది ద్రవ్య రూపంలో ఉండాలి.
5. **వ్యయ భావన:** ఈ భావన ప్రకారం ఒక ఆస్తిని కొన్నప్పుడు దానికి వాస్తవంగా చెల్లించిన ధరను లేదా దానిని పొందడానికి అయినా విలువలను మాత్రమే నమోదు చేయాలి.

3. అకౌంటింగ్ ధ్యేయాలు ఏమిటి?

జ. **ప్రధానమైన అకౌంటింగ్ ధ్యేయాలు:**

1. వ్యాపార వ్యవహారాల పుస్తకాలను నిర్వహించడం.
2. వ్యాపార కార్యకలాపాల ఫలితాలనుతెలుసుకోవడం.
3. ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడం.
4. తెలుసుకున్న వ్యాపార ఫలితాలను ఆర్థిక స్థితిగతులను వీటిని ఉపయోగించే వ్యక్తులకు అందజేయటం.

4. అకౌంటింగ్ సంప్రదాయాలు వివరించండి?

జ. 1. **సమాచారాన్ని వెల్లడి చేసే సంప్రదాయం:** ఈ సంప్రదాయం ప్రకారం ఆర్థిక నివేదికలు ముఖ్యమైన సమాచారాన్ని సంపూర్ణంగా వెల్లడి చేసే విధంగా ఉండాలి. ఈ నివేదికలను ఆధారంగా చేసుకొని వ్యాపార సంస్థ సమాచారంపై ఆసక్తి గల వ్యక్తులు నిర్ణయాలు తీసుకొంటారు.

2. **విషయ ప్రాధాన్యత సంప్రదాయం:** ఈ సంప్రదాయం ప్రకారం నిర్ణయాలను ప్రభావితం చేసే అతి ముఖ్యమైన లేదా ప్రాధాన్యత గల సమాచారాన్ని మాత్రమే ఆర్థిక నివేదికలలో పొందుపరచాలి. ప్రాధాన్యత లేని అంశాలను వదలి వేయటం గాని లేదా ఒక అంశాన్ని మరొక అంశంతో కలపడం గాని చేయాలి.

TSBIE

3. **అనురూప సంప్రదాయాలు:** ఈ సంప్రదాయం ప్రకారం అకౌంటింగ్ నియమాలు ఆచరించిన పద్ధతులు, ప్రతి సంవత్సరం ఒకే విధంగా ఉండాలి. వాటిని మార్చకూడదు. ఆ విధంగా ఉంటేనే ఒక సంవత్సర ఫలితాలను మరొక సంవత్సర ఫలితాలతో పోల్చటానికి అవకాశం ఉంటుంది.
4. **మితవాద సంప్రదాయం:** ఈ సంప్రదాయం ప్రకారం ఊహించిన లాభాలను చూపకుండా సంభవించడానికి అవకాశం ఉన్న నష్టాలను పొందు పరచవచ్చు. దీని అర్థం. అన్ని సంభవించడానికి అవకాశం ఉన్న నష్టాలను పరిగణనలోకి తీసుకొని అనుమానాస్పదంగా ఉన్న ఆదాయాలను వదిలివేసి పుస్తకాలలో నమోదు చేఆఅయలి.

5. డెబిట్, క్రెడిట్ సూత్రాలను ఉదాహరణలతో తెలపండి?

జ. 1. **వ్యక్తిగత ఖాతాలు** — పుచ్చుకొనే వారి ఖాతాకు డెబిట్ చేయాలి
(సహజ కృత్రిమ ప్రాతినిధ్య వ్యక్తులు) — ఇచ్చే వారి ఖాతాకు క్రెడిట్ చేయాలి

2. **వాస్తవిక ఖాతాలు** — వచ్చే ఆస్తిని డెబిట్ చేయండి.
(ఆస్తులు) — వెళ్ళే ఆస్తిని క్రెడిట్ చేయండి.

3. **నామమాత్రపు ఖాతాలు** — అన్ని వ్యయాలను నష్టాలను డెబిట్ చేయాలి.
(వ్యయాలు, నష్టాలు, ఆదాయాలు, లాభాలు) — అన్ని ఆదాయాలను, లాభాలను క్రెడిట్ చేయాలి.

చిట్టా పద్దులు

1. క్రింద వ్యవహారాలకు చిట్టాపద్దులు నమోదు చేయండి.

2019

మార్చి 1 చంద్రికిరణ్ ₹ 20,000తో వ్యాపారం ప్రారంభించాడు.

మార్చి 2 యంత్రం కొనుగొళ్ళ ₹ 800

మార్చి 5 ఫర్నిచర్ అమ్మకం ₹ 6,000

మార్చి 6 చెల్లించిన అద్ది ₹ 2,000.

జ. **చంద్ర కిరణ్ పుస్తకాలలో చిట్టా పద్దులు**

తేది	వివరాలు అ.పు.	డెబిట్ సంఖ్య	క్రెడిట్ మొత్తం	మొత్తం
	2019			
మార్చి 1	నగదు ఖాతా Dr		20,000	
	To చంద్రకిరణ్ మూలధనం ఖాతా			20,000
	(మూలధనం కోసం వ్యాపారంలోకి నగదు తెచ్చినందున)			
2	యంత్రం ఖాతా Dr		8,000	
	To నగదు ఖాతా			8,000
	(నగదుపై యంత్రం కొన్నందుకు)			
5	నగదు ఖాతా Dr		6,000	
	To ఫర్నిచర్ ఖాతా			6,000
	(నగదుపై ఫర్నిచర్ అమ్మినందుకు)			
6	అద్దె ఖాతా Dr		2,000	
	To నగదు ఖాతా			2,000
	(అద్దె చెల్లించినందుకు)			

TSBIE

Questions for Practice

1. క్రింద వ్యవహారాలకు చిట్టాపద్దులు నమోదు చేయండి.

2020

ఏప్రిల్ 1 మణి తేజ ₹ 50,000 తో వ్యాపారాన్ని ప్రారంభించాడు.

2 నగదు అమ్మకాలు ₹ 10,000

5 యంత్రం అమ్మకాలు ₹ 8,000

10 ఫర్నిచర్ కొనుగోళ్ళ ₹ 5,000

2. క్రింద వ్యవహారాలకు చిట్టా పద్దులు నమోదు చేయండి.

2020

సెప్టెంబర్ 1 నిషిత ₹ 30,000 తో వ్యాపారాన్ని ప్రారంభించాడు.

5 నగదుకు సరుకు కొనుగొళ్ళ ₹ 15,000

10 చెల్లించిన జీతాలు ₹ 5,000

15 వసూలైన వడ్డీ ₹ 1500

3. క్రింద వ్యవహారాలకు చిట్టా పద్దులు నమోదు చేయండి.

2019

మే 1 శరత్‌శ్రీ ₹ 25,000 తో వ్యాపారాన్ని ప్రారంభించాడు.

6 నగదుకు అమ్మకం ₹ 5,000

15 ఫర్నిచర్ అమ్మకం ₹ 2,000

20 చెల్లించిన అద్దె ₹ 800

ఆవర్జా ఖాతాలు

1. క్రింద సమాచారం నుండి నిషిత ఖాతాను తయారు చేయండి.

2020

మార్చి	1	నిషిత నుండి రావలసిన మొత్తం	₹ 10,000
	4	నిషితకు అమ్మిన సరుకు	₹ 13,000
	12	నిషిత వాపసు చేసిన సరుకులు	₹ 5,000
	16	నిషిత నుండి వచ్చిన నగదు	₹ 4000
	25	నిషిత నుండి వచ్చిన చెక్కు	₹ 3000

జ. Dr. **నిషిత ఖాతా** Cr.

తేది	వివరాలు	చి.పు	మొత్తం	తేది	వివరాలు	చి.పు	మొత్తం
2020				2020			
మార్చి 1	To తెల్చిన నిల్వ		10,000	మార్చి 12	By అమ్మకాల వాపస ఖాతా		5,000
మార్చి 4	To అమ్మకాల ఖాతా		13,00	మార్చి 16	By నగదు కాతా		4,000
				మార్చి 25	By బ్యాంకు ఖాతా		3,000
				మార్చి 31	By తేల్చిన నిల్వ		11,000
			23,000				23,000
ఏప్రిల్ 1	To తెచ్చిన నిల్వ		11,000				

TSBIE

Questions for Practice

1. క్రింద సమాచారం నుండి మణి తేజ ఖాతాను తయారు చేయండి.

2019

మే	2	మణి తేజ చెల్లించవలసిన మొత్తం	₹ 10,000
	9	మణితేజ నుండి కొనుగోళ్ళు	₹ 14,000
	16	మణితేజ వాపసు చేసిన సరుకులు	₹ 3,000
	21	మణితేజకి చెల్లించిన నగదు	₹ 12,000
	25	మణితేజకి నుండి కొనుగొళ్ళు	₹ 7,000

(జవాబు : 16,000)

2. క్రింద సమాచారం నుండి చంద్రకిరణ్ ఖాతాను తయారు చేయండి.

2018

ఏప్రిల్	7	చంద్రకిరణ్ నుండి రావలసినది	₹ 3500
	7	చంద్రకిరణ్ అమ్మిన సరుకు	₹ 1500
	10	చంద్రకిరణ్ నుండి కొనుగోళ్ళు	₹ 1000
	15	చంద్రకిరణ్‌కు చెల్లించిన నగదు	₹ 800
	23	చంద్రకిరణ్ నుండి వచ్చిన నగదు	₹ 500
	25	చంద్రకిరణ్‌కు వాపసు చేసిన నగదు	₹ 200

(జవాబు : 4500)

3. క్రింద సమాచారం నుండి సోని ఖాతాను తయారు చేయండి.

2021

మార్చి	1	సోని నుండి సరుకు కొనుగోళ్ళు	₹ 40,000
	4	సోనికు చెల్లించిన నగదు	₹ 7,000
	12	సోనికు వాపసు చేసిన సరుకు	₹ 2500
	18	చెక్కు ద్వారా సోనికు చెల్లింపు	₹ 9800
	21	సోనికు ఇచ్చిన డిస్కౌంట్	₹ 500
	25	సోని నుండి నగదుకు కొనుగోళ్లు	₹ 1500
	28	సోని నుండి ఫర్నిచర్ కొనుగోళ్లు	₹ 6000

(జవాబు : 26,200)

TSBIE

యూనిట్ **2**

సహాయక చిట్టాలు

2 MARKS QUESTIONS

సహాయక పుస్తకాలు

1. కింది వివరాల నుంచి కొనుగోలు చిట్టా కొనుగోలు వాపసుల చిట్టాను తయారు చేయండి.

2021		
జనవరి 1	తేజ నుంచి సరుకు కొనుగోలు	10,000
2	రిషి నుండి సరుకు కొనుగోలు	20,000
6	రిత్విక్ నుండి సరుకు కొనుగోలు	30,000
11	శివ నుండి సరుకు కొనుగోలు	50,000
13	తేజకు వాపసు చేసిన సరుకు	1,000
15	రిషికి వాపసు చేసిన సరుకు	2,000
20	రిత్విక్‌కు వాపసు చేసిన సరుకు	3,000

కొనుగోలు చిట్టా

తేది	వివరాలు	ఇన్వాయిస్ సంఖ్య	అవర్జాపుట సంఖ్య	మొత్తం రూ||
2021				
జనవరి 1	తేజ	1		10,000
2	రిసి	2		20,000
6	రిత్విక్	3		30,000
11	శివ	4		50,000
	మొత్తం			1,10,000

TSBIE

Questions for Practice

1. కింది వివరాల నుంచి కొనుగోలు చిట్టా కొనుగోలు వాపసుల చిట్టాను తయారు చేయండి.

2021		
మార్చి 1	విజయ్ నుండి సరుకు కొనుగోలు	5,000
2	సాయి నుండి సరుకు కొనుగోలు	4,000
3	శ్రీను నుండి సరుకు కొనుగోలు	3,000
10	వెంకట్ నుండి సరుకు కొనుగోలు	6,000
12	విజయ్‌కు వాపసు చేసిన సరుకు	500
13	సాయికి వాపసు చేసిన సరుకు	1,000
15	శ్రీనుకి వాపసు చేసిన సరుకు	2,000

2. కింది వివరాల నుంచి కొనుగోలు చిట్టా కొనుగోలు వాపసుల చిట్టాను తయారు చేయండి.

2021		
జూన్ 1	దివ్య నుండి సరుకు కొనుగోలు	1,000
5	స్రవంతి నుండి సరుకు కొనుగోలు	2,000
10	నందిని నుండి సరుకు కొనుగోలు	3,000
13	సునీత నుండి సరుకు కొనుగోలు	4,000
15	దివ్యకు వాపసు చేసిన సరుకు	200
16	స్రవంతికి వాపసు చేసిన సరుకు	300
18	నందినికి వాపసు చేసిన సరుకు	500

TSBIE

అసలు చిట్టా

1. ఈ క్రింది వాఇవరాల నుండి వచ్చిన 31 2021 వ తేదీన ప్రారంభ పద్దు రాయండి.

నగదు	5,000
వివిధ రుణగ్రస్తులు	20,000
సరుకు	10,000
యంత్రాలు	15,000
వివిధ రుణదాతలు	10,000
చెల్లింపు బిల్లులు	5,000

అసలు చిట్టా

తేది	వివరాలు		అప్పుల	డెబిట్ రూ॥	క్రెడిట్ రూ॥
మార్చి 31	నగదు ఖాతా	Dr		5,000	
2021	వివిధ రుణగ్రస్తుల ఖాతా	Dr		20,000	
	నగదు కాతా	Dr		10,000	
	యంత్రాల కాతా	Dr		15,000	
	To వివిధ రుణదాతల ఖాతా				10,000
	To చెల్లింపు బిల్లుల ఖాతా				5,000
	To మూలదనం ఖాతా				35,000
	(గత సంవత్సర ఆస్తులు, అప్పులను ప్రస్తుత సంవత్సరానికి తీసుకొని వచ్చినందున)				

Questions for Practice

1. ఈ క్రింది వివరాల నుండి వచ్చిన 31 2021 వ తేదీన ప్రారంభ పద్దు రాయండి.

2021		
జనవరి 1	నగదు	10,000
	సరుకు	20,000
	యంత్రాలు	30,000
	వసూలు బిల్లులు	40,000
	రుణదాతలు	20,000
	చెల్లింపు బిల్లులు	10,000

2. ఈ క్రింది వివరాల నుండి వచ్చిన 31 2021 వ తేదీన ప్రారంభ పద్దు రాయండి.

ఫర్నిచరు	20,000
సరుకు	5,000
యంత్రాలు	30,000
రుణగ్రస్తులు	15,000
రుణదాతలు	10,000
బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్	5,000
చెల్లింపు బిల్లులు	20,000

3. ఈ క్రింది వివరాల నుండి వచ్చిన 31 2021 వ తేదీన ప్రారంభ పద్దు రాయండి.

నగదు	50,000
సరుకు	30,000
వసూలు బిల్లులు	20,000
భవనాలు	30,000
రుణదాతలు	10,000
చెల్లింపు బిల్లులు	20,000

TSBIE

యూనిట్ **3**

నగదు పుస్తకం మరియు బ్యాంక్ నిల్వల సమన్వయ పట్టిక

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. నగదు డిస్కౌంటు

జ. గడువు తేదిన లేదా గడువు తేది కంటే ముందు నగదు చెల్లించినందుకు రుణదాత రుణగ్రస్తునకు ఇచ్చే డిస్కౌంటును నగదు డిస్కౌంటు అంటారు.

2. ఎదురు పద్దు

జ. ఒకే తేదీన, ఒక వ్యవహారాన్ని మూడు వరుసల నగదు పుస్తకాలలో రెండు వైపుల (డెబిట్ వైపు, క్రెడిట్ వైపు) నమోదు చేసే పద్దులను ఎదురు పద్దు అంటారు.

3. బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీ అనగానేమి?

జ. ఒక నిర్ణీత తేదీన నగదు పుస్తకం నిల్వ, పాస్‌బుక్ ప్రకారం నిల్వలకు గల తేడాలను సమన్వయపరుస్తూ తయారుచేసే నివేదికనే బ్యాంకు నిల్వల సమన్వయపట్టి అంటారు.

4. ఓవర్ డ్రాఫ్ట్ అనగానేమి?

జ. కరెంటు ఖాతాదారు బ్యాంకులో ఉన్న మొత్తాలకంటే ఎక్కువగా బ్యాంకు నుండి తీసినట్లయితే దానిని ఓవర్ డ్రాఫ్ట్ లేదా ప్రతికూల నిల్వ అంటారు.

SHORT ANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. కింద ఇచ్చిన వ్యవహారాల నుంచి సాధారణ నగదు పుస్తకం తయారు చేయండి.

2021		
జనవరి 1	సాయి వ్యాపారానికి తెచ్చిననగదు	20,000
2	నగదు అమ్మకాలు	6,000
3	సరుకు కొనుగోళ్ళు	3,000
4	విజయ్ నుంచి వచ్చిన నగదు	10,000
10	స్టేషనరీ కొనుగోలు	10,000
12	వచ్చిన కమీషన్	1,000
18	జీతాల చెల్లింపు	3,000
31	అద్దె చెల్లింపు	2,000

TSBIE

Dr **సాధారణ నగదు పుస్తకం** Cr

తేది	వివరాలు	అప్పుల సంఖ్య	మొత్తం	తేది	వివరాలు	అప్పులు సంఖ్య	మొత్తం
2021				2021			
జనవరి 1	To మూలధనం ఖాతా		20,000	జనవరి 3	By కొనుగోలు ఖాతా		3,000
2	To అమ్మకాల ఖాతా		6,000	10	By స్టేషనరి ఖాతా		10,000
4	To విజయ్ ఖాతా		10,000	18	By జీతాల కాతా		3,000
12	To కమీషన్ ఖాతా		1,000	31	By అద్దె కాతా		2,000
					By తేల్చిన నిల్వ		19,000
			37,000				37,000
ఫిబ్రవరి 1 2021	To తెచ్చిన నిల్వ		19,000				

Questions for Practice

1. కింద ఇచ్చిన వ్యవహారాల నుంచి సాధారణ నగదు పుస్తకం తయారు చేయండి.

2021		
మార్చి 1	శ్రీను వ్యాపారానికి తెచ్చిన నగదు	50,000
2	నగదు అమ్మకాలు	10,000
3	నగదు కొనుగోళ్ళు	5,000
5	వెంకట్ నుండి వచ్చిన నగదు	20,000
6	కంప్యూటర్ కొనుగోలు	20,000
10	జీతాల చెల్లింపు	5,000
20	వచ్చిన అద్దె	10,000
28	వచ్చిన కమీషన్	5,000

2. కింద ఇచ్చిన వ్యవహారాల నుంచి సాధారణ నగదు పుస్తకం తయారు చేయండి.

2021		
జూన్ 1	వ్యాపార ప్రారంభానికి తెచ్చిన నగదు	30,000
3	నగదు అమ్మకాలు	30,000
5	నగదు కొనుగోలు	20,000
10	తేజ నుండి వచ్చిన నగదు	10,000
15	స్టేషనరీ కొనుగోలు	5,000
20	వచ్చిన అద్దె	1,000
25	చెల్లించిన జీతాలు	10,000
30	చెల్లించిన మరమ్మత్తులు	5,000

TSBIE

LONG ANSWER TYPE QUESTIONS (10 MARKS)

1. కింది వ్యవహారాలను మూడు వరుసల నగదు–చిట్టి తయారు చేయండి.

2021		
మార్చి 1	చేతిలో నగదు	5,000
	బ్యాంకులో నగదు	10,000
5	నగదు అమ్మకాలు	10,000
6	బ్యాంకులో వేసిన నగదు	5,000
8	రిత్విక్‌కు చెల్లించిన నగదు	2,500
	వచ్చిన డిస్కౌంట్	500
10	వచ్చిన కమీషన్	1,000
18	విజయ్ నంఅఉచి వచ్చిన నగదు	5,500
	ఇచ్చిన డిస్కౌంట్	100
20	ఆఫీసు అవసరాలకు బ్యాంకు నుంచి తీసిన నగదు	3,000
25	జీతాల చెల్లింపు	1,000
29	వచ్చిన అద్దె	1,000
31	టెలిఫోన్ బిల్లు చెల్లింపు	500

జ. **మూడు వరుసల నగదు చిట్టా**

తేది	వివరాలు	అ.ప్ర సంఖ్య	నగదు	బ్యాంకు	ఇచ్చిన డిస్కౌంట్	తేది	వివరాలు సంఖ్య	అ.ప్ర	నగదు	బ్యాంకు	వచ్చిన డిస్కౌంట్
2021						2021					
మార్చి 1	To తెచ్చిన నిల్వ		5000	10000		మార్చి 6	By బ్యాంకు ఖాతా		5000		
5	To అమ్మకాల ఖాతా		10000			8	రిత్విక్ ఖాతా		2,500		500
6	To నగదు కాతా (ఎ)			5000		20	By నగదు ఖాతా (ఎ)			3000	
10	To కమీషన్ ఖాతా		1000			25	By జీతాల ఖాతా			1000	
18	To విజయ్ ఖాతా		5000		100	31	By టెలిఫోన్ ఖర్చుల ఖాతా			500	
20	To బ్యాంకు ఖాతా		3000			31	By తేచ్చిన నిల్వ		17000	10500	
			24500	15000	100				24500	15000	500
ఏప్రిల్ 2021	To తెచ్చిన నిల్వ		17000	10500							

TSBIE

Questions for Practice

1. కింది వ్యవహారాలను మూడు వరుసల నగదు–చిట్టి తయారు చేయండి.

2021		
జనవరి 1	చేతిలో నగదు	10,000
3	బ్యాంకులో నగదు	20,000
4	నగదు కొనుగోళ్ళు	3,000
9	బ్యాంకులో వేసిన నగదు	2,000
10	రాజేష్ నుంచి వచ్చిన నగదు ఇచ్చిన డిస్కౌంట్	2,000
18	స్టేషనరీ కొనుగోలు	1,000
20	నానీకి చెల్లించిన నగదు వచ్చిన డిస్కౌంట్	500
25	ఆఫీసు అవసరాలకు బ్యాంకు నుంచి తీసిన నగదు	1,000
28	చెల్లించిన అద్దె	500
31	వచ్చిన వడ్డీ	200

2. కింది వ్యవహారాలను మూడు వరుసల నగదు–చిట్టి తయారు చేయండి.

2021		
మార్చి 1	చేతిలో నగదు	5,000
	బ్యాంకులో నగదు	10,000
5	కొనుగోళ్ళు	1,000
8	అమ్మకాలు	3,000
10	బ్యాంకులో వేసిన నగదు	1,000
12	స్టేషనరీ కొనుగోలు	500
18	రాజేశ్ నుంచి వచ్చిననగదు	10,000
	ఇచ్చిన డిస్కౌంట్	1,000
21	ఆఫీసు అవసరాలకు బ్యాంకు నుంచి తీసిన నగదు	5,000
28	జీతాల చెల్లింపు చెక్కు ద్వారా	1,000
29	వచ్చిన అద్దె	1,000
31	చెల్లించిన వడ్డీ	100

TSBIE

ESSAY TYPE QUESTIONS (10 MARKS)

1. కింద ఇచ్చిన వివరాల నుండి M/s వాగ్దేవి బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారుచేయండి.

1. నగదు పుస్తకం ప్రకారం బ్యాంకు నిల్వ ₹ 20,000.
2. ఉమకి జారీచేసిన చెక్కులు చెల్లింపునకు దాఖలు కానివి ₹ 1,000.
3. బ్యాంకులో డిపాజిట్ చేసిన చెక్కులు ఇంకా వసూలకానివి ₹ 3,000.
4. పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ అయిన బ్యాంకు ఛార్జీలు ₹ 100.
5. బ్యాంకు వసూలుచేసిన పెట్టుబడులపై వడ్డీ ₹ 1,500.

జ. **M/s వాగ్దేవి బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీ**

వివరాలు	మొత్తం ₹	మొత్తం ₹
నగదు పుస్తకం ప్రకారం నిల్వ		20,000
కూడండి		
1. ఉమకి జారీచేసిన చెక్కులు చెల్లింపునకు దాఖలుకానివి	1,000	
2. బ్యాంకు వసూలుచేసిన పెట్టుబడులపై వడ్డీ	1,500	2,500
		22,500
తీసివేయండి		
1. బ్యాంకులో డిపాజిట్ చేసిన చెక్కులు ఇంకా వసూలుకానివి	3,000	
2. పాస్‌బుక్‌లో డెబిట్ అయిన బ్యాంకు ఛార్జీలు	100	3,100
పాస్‌బుక్ ప్రకారం బ్యాంకు నిల్వ		19,400

Questions for Practice

1. క్రింది వివరాల ఆధారంగా M/s. గాయిత్రి బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారు చేయండి.

ఎ) నగదు పుస్తకం ప్రకారం బ్యాంకు నిల్వ ₹ 15,000

బి) బ్యాంకులో డిపాజిట్ చేసిన చెక్కులు ఇంకా వసూలు కానివి ₹ 1,200

సి) శ్రీదేవికి జారీ చేసిన చెక్కులు ఇంకను చెల్లింపునకు దాఖలు కానివి ₹ 1,800

డి) పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ అయిన బ్యాంకు ఛార్జీలు ₹ 50

ఇ) బ్యాంకులో క్రెడిట్ అయిన డిపాజిట్‌పై వడ్డీ ₹ 250

(జవాబు: పాస్ బుక్ ప్రకారం నిల్వ ₹ 16,800)

TSBIE

2. క్రింది వివరాల నుండి M/s. రిషిక్ బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారు చేయండి.

ఎ) నగదు పుస్తకం ప్రకారం నిల్వ ₹ 8,000

బి) మంజుకి జారీ చేసిన చెక్కులు ఇంకను చెల్లింపునకు దాఖలు కానివి ₹ 600

సి) బ్యాంకులో డిపాజిట్ చేసిన చెక్కులు ఇంకా వసూలు కానివి ₹ 1,500

డి) పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ అయిన బ్యాంకు చార్జీలు ₹ 100

ఇ) పాస్‌బుక్‌లో క్రెడిట్ అయిన పెట్టుబడులపై వడ్డీ ₹ 200.

(జవాబు: పాస్‌బుక్ ప్రకారం నిల్వ ₹ 7,200)

పాస్ బుక్ ప్రకారం అనుకూల నిల్వ

1. 31-3-2020 తేదీ నాటి సంవేద బ్యాంకు నిల్వల సమన్వయ పట్టిని తయారు చేయండి.

ఎ) పాస్ బుక్ ప్రకారం నిల్వ ₹ 35,000

బి) గ్రీష్మకి జారీ చేసిన చెక్కులు ₹ 1,000 మరియు ₹ 2,000 ఇంకను చెల్లింపునకు దాఖలు కాలేదు.

సి) పాస్‌బుక్‌లో నమోదు కాని వసూలు కోసం బ్యాంకుకి పంపిన చెక్కు ₹1,500

డి) బ్యాంకు వారు డెబిట్ చేసిన కమీషన్ ₹ 100 మరియు ₹ 250 క్రెడిట్ చేసిన వడ్డీ పాస్ బుక్‌లో మాత్రమే నమోదు అయినది.

జ. **31.3.2020 తేది నాటి సంవేద్ బ్యాంకు నిల్వల సమన్వయ పట్టిక**

వివరాలు	మొత్తం ₹	మొత్తం ₹
పాస్ బుక్ ప్రకారం నిల్వ		35,000
కూడండి		
1. వసూలు కోసం బ్యాంకుకి పంపిన చెక్కులు, వసూలు కానివి	1,500	
2. బ్యాంకు డెబిట్ చేసిన కమీషన్	100	1,600
		36,600
తీసివేయండి		
ఎ) గ్రీష్మకి జారీచేసిన చెక్కులు ఇంకను చెల్లింపునకు దాఖలు కానివి (1000 + 2000)	3,000	
బి) బ్యాంకు వారు క్రెడిట్ చేసిన వడ్డీ	250	3,250
నగదు పుస్తకం ప్రకారం నిల్వ		32,350

TSBIE

Questions for Practice

1. **M/r. వేదాంత్ బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారుచేయండి.**
   - ఎ) పాస్‌బుక్ ప్రకారం నిల్వ ₹ 42,000
   - బి) ఆరుష్‌కు జారీచేసిన చెక్కులు ఇంకను చెల్లింపునకు దాఖలు కానివి ₹ 5,000
   - సి) వసూలుకోసం బ్యాంకుకి పంపిన చెక్కు ఇంకా వసూలు కానివి ₹ 3,500
   - డి) బ్యాంకు వారు మనకి ఇచ్చిన వడ్డీ ₹ 200 మరియు తీసుకున్న కమీషన్ పాస్‌బుక్‌లో మాత్రమే నమోదు అయినవి.

   (జవాబు: నగదు పుస్తకం ప్రకారం ₹ 40,600)

2. **క్రింది వివరాల నుండి M/s. అనీష్ బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని 31.3.2019 నాటికి తయారు చేయండి.**
   - ఎ) పాస్‌బుక్ ప్రకారం నిల్వ ₹ 15,000
   - బి) జయకి 25.03.2019 నాడు జారీచేసిన చెక్కులు₹ 4,000 మరియు ₹ 800 02.04.2019 నాడు దాఖలు అయినవి (కూడాలి).
   - సి) వసూలు కోసం బ్యాంకుకి పంపిన చెక్కు బ్యాంకు ₹ 6,000 ఇంకను వసూలుకానివి.
   - డి) బ్యాంకు వారు క్రెడిట్ చేసిన వడ్డీ ₹ 150 మరియు ₹ 100 బ్యాంకు కమీషన్ పాస్‌బుక్‌లో మాత్రమే నమోదు అయినవి.

   (జవాబు: నగదు పుస్తకం ప్రకారం నిల్వ ₹ 16,150)

ప్రతికూల నిల్వ – నగదు పుస్తకం ప్రకారం నిల్వ

1. **30-6-2020 న నగదు పుస్తకం ప్రతికూల నిల్వ ₹ 14,500 క్రింది విషయాల సహాయంతో వేదాంత్ బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారుచేయండి.**
   - ఎ) సప్లయిదారుడైన అపర్ణకి 20.06.2020 జారీచేసిన చెక్కులు, ఇంకా చెల్లింపునకు దాఖలు కానివి₹ 1,500
   - బి) డిపాజిట్ చేసిన, వసూలు కాని చెక్కులు ₹ 3,000

సి) నేరుగా బ్యాంకులో జమచేసిన వసూలు బిల్లు ₹1,000

డి) బ్యాంకులో డెబిట్ అయిన ఓవర్‌డ్రాఫ్ట్‌పై వడ్డీ ₹ 200

ఇ) బ్యాంకు వారు తప్పుగా డెబిట్ చేసినవి ₹ 100

జ. **30.6.2020 నాటి వేదాంత్ బ్యాంకు నిల్వల సమన్వయ పట్టిక**

వివరాలు	మొత్తం ₹	మొత్తం ₹
నగదు పుస్తకం ప్రకారం ఓవర్‌డ్రాఫ్ట్ నిల్వ		14,500
కూడండి		
ఎ) డిపాజిట్ చేసిన, వసూలు కాని చెక్కులు	3,000	
బి) బ్యాంకులో డెబిట్ అయిన ఓవర్‌డ్రాఫ్ట్‌పై వడ్డీ	200	
సి) బ్యాంకులో తప్పుగా డెబిట్ అయిన నగదు	100	3,300
		17,800
తీసివేయండి		
ఎ) అపర్ణకి జారీచేసిన చెక్కులు, ఇంకను దాఖలు కానివి	1,500	
బి) బ్యాంకు వసూలు చేసిన వసూలు బిల్లు	1,000	2,500
పాస్‌బుక్ ప్రకారం ఓవర్‌డ్రాఫ్ట్ నిల్వ		15,300

TSBIE

Questions for Practice

1. 31.3.2021 నాటి M/s. జానకి నగదు పుస్తకం ప్రతికూల నిల్వ ₹ 22,000 క్రింది విషయాల సహాయంతో బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారుచేయండి.

ఎ) సప్లయిదారుడైన అరుణకి 25.03.2021 న జారీచేసిన చెక్కులు, ఇంకా చెల్లింపునకు దాఖలు కానివి₹ 700

బి) డిపాజిట్ చేసిన, వసూలు కాని చెక్కులు ₹ 1,200

సి) నేరుగా బ్యాంకులో జమచేసిన వసూలు బిల్లులు ₹ 2,000

డి) బ్యాంకులో డెబిట్ అయిన ఓవర్‌డ్రాఫ్ట్‌పై వడ్డీ ₹ 500

ఇ) బ్యాంకు వారు తప్పుగా డెబిట్ చేసిన నగదు ₹ 1,000

(జవాబు: పాస్‌బుక్ ప్రకారం బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్ నిల్వ ₹ 22,000)

2. 31.08.2021 నాటి M/s. సోను బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారు చేయండి.

ఎ) నగదు పుస్తకం ప్రకారం ప్రతికూల/ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ ₹ 21,000

బి) సాయికి జారీచేసిన చెక్కులు ₹ 1,000 ఇంకను దాఖలు కానివి.

సి) డిపాజిట్ చేసిన వసూలుకాని చెక్కులు ₹ 800

డి) నేరుగా బ్యాంకులో జమచేసిన వసూలు బిల్లులు ₹ 500

ఇ) బ్యాంకులో డెబిట్ అయిన ఓవర్‌డ్రాఫ్ట్‌పై వడ్డీ ₹ 600

ఎఫ్) బ్యాంకు వారు తప్పుగా డెబిట్ చేసిన నగదు ₹ 900

(జవాబు: పాస్‌బుక్ ప్రకారం బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్ నిల్వ ₹ 20,800)

యూనిట్ **4**

అంకణా మరియు తప్పుల సవరణ

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. అంకణాను నిర్వచించండి.

జ. వ్యాపార పుస్తకాల అంకగణితపు ఖచ్చితత్వాన్ని పరీక్షించే ఉద్దేశ&ంఅయతో ఆవర్జా నుంచి గ్రహించిన డెబిట్, క్రెడిట్ నిల్వలతో తయారు చేసిన నివేదికను అంకణా అంటారు.

2. అనామతు ఖాతా

జ. అంకణా నిల్వల మధ్య తేడా వచ్చినప్పుడు, ఆ వ్యత్యాసాన్నీ తాత్కాలికంగా ఒక కాతాకు బదిలీ చేస్తారు. దీనినే అనామతు ఖాతా అంటారు.

TSBIE

SHORT ANSWER TYPE QUESTIONS (5 MARKS)

1. ఈ క్రింది నిల్వల నుండి 31-12-2020న మోహన్ అంకణా తయారు చేయండి.

వివరాలు	మొత్తం రూ॥	వివరాలు	మొత్తం రూ॥
ప్రారంభపు సరుకు	18,000	వసూలు బిల్లులు	12,000
మూలధనం	25,000	రుణ దాతలు	20,000
చెల్లింపు బిల్లులు	15,000	యంత్రాలు	10,000
రుణగ్రస్తులు	10,000	భవనాలు	10,000

జ. **31-12-2020 న మోహన్ యొక్క అంకణా**

వివరాలు / ఖాతా పేరు	అ.పు సంఖ్య	డెబిట్ నిల్వలు రూ॥	క్రెడిట్ నిల్వలు రూ॥
ప్రారంభపు సరుకు		18,000	–
మూలధనం		–	25,000
చెల్లింపు బిల్లులు		–	15,000
రుణగ్రస్తులు		10,000	–
వసూలు బిల్లులు		12,000	–
రుణ దాతలు		–	20,000
యంత్రాలు		10,000	–
భవనాలు		10,000	–
మొత్తం		60,000	60,000

Questions for Practice

1. క్రింది వివరాల నుండి పవన్ యొక్క అంకణాను తయారు చేయండి.

వివరాలు	మొత్తం రూ॥	వివరాలు	మొత్తం రూ॥
అమ్మకాలు	28,000	బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్	12,000
ఫర్నీచర్	20,000	కొనుగోళ్ళు	25,000
బ్యాంకులో నగదు	26,000	మూలధనం	30,000
జీతాలు	14,000	సాధారణ రిజర్వు	15,000

2. క్రింది వివరాల నుండి యాధవ్ యొక్క అంకణాను తయారు చేయండి.

వివరాలు	మొత్తం రూ॥	వివరాలు	మొత్తం రూ॥
అమ్మకాలు	22,000	కొనుగోళ్ళు	33,000
అమ్మకాల వాపసులు	2,000	కొనుగోలు వాపసులు	3,000
మూలధనం	30,000	ముగింపు సరుకు	15,000
ప్లాంటు	25,000	బ్యాంకు రుణం	20,000

3. క్రింది వివరాల నుండి ప్రవీణ్ యొక్క అంకణాను తయారు చేయండి.

వివరాలు	మొత్తం రూ॥	వివరాలు	మొత్తం రూ॥
మూలధనం	30,000	ఇచ్చిన డిస్కౌంట్	5,000
సొంత వాడకాలు	10,000	రాని బాకీలు	15,000
వేతనాలు	8,000	వచ్చిన డిస్కౌంట్	20,000
గుడ్‌విల్	22,000	వివిధ రుణదాతలు	10,000

TSBIE

2. అంకణా వల్ల వెల్లడి అయ్యే తప్పులను వివరించండి.

జ. అంకణాను తయారు చేయడం వల్ల తెలుసుకొనే తప్పులను అంకణా వల్ల వెల్లడి అయ్యే తప్పులు అంటారు. అవి క్రింది విధంగా ఉంటాయి.

1) **వ్యవహారాన్ని ఖాతాతో, తప్పువైపున నమోదు చేయడం:** ఖాతాలో డెబిట్ వైపు నమోదు చేయాల్సిన వ్యవహారాన్ని క్రెడిట్ వైపు లేదా క్రెడిట్ వైపు నమోదు చేయాల్సిన వ్యవహారాన్ని డెబిట్‌వైపు నమోదు చేయడం.
2) **ఖాతాలో తప్పు మొత్తాన్ని నమోదు చేయడం:** వ్యవహారంలో ఉండే మొత్తాన్ని, ఖాతాలో తప్పుగా నమోదు చేయడం. ఉదాహరణకు రూ॥ 10,000/- మొత్తాన్ని ఖాతాలో రూ॥ 1,000/-గా రాయడం.
3) **కూడికలలో తప్పులు:** సహాయక పుస్తకాలలో కానీ, ఆవర్జాలో కాని వ్యవహారాల మొత్తాన్ని తప్పుగా కూడడం.
4) **తప్పుగా ముందుకు తీసుకుపోవడం:** ఒక పేజీలోని మొత్తాన్ని తరువాత పేజీలో తప్పుగా రాయడం. ఉదాహరణకు ఒక పేజీలో రూ. 1000/- రాయడం.
5) **పాక్షిక తొలగింపు దోషాలు:** చిట్టా పద్దులోని రెండు అంశాలలో ఒక అంశాన్ని మాత్రమే ఆవర్జా ఖాతాలో నమోదు చేసి, రెండవ అంశాన్ని నమోదు చేయకపోవడం.
6) **రెండుసార్లు నమోదుకు సంబంధించిన దోషం:** ఒకే అంశాన్ని రెండుసార్లు చిట్టాలో రాయడం. ఉదాహరణకు చెల్లించిన వేతనాలు రూ॥ 500/- వేతనాల ఖాతాలో రెండుసార్లు నమోదు చేయడం.

3. అంకణా వల్ల వెల్లడి కాని తప్పులను వివరించండి.

జ. అంకణాను తయారు చేయడం వల్ల తెలుసుకొనే తప్పులను అంకణా వల్ల వెల్లడి అయ్యే తప్పులు అంటారు. అవి క్రింది విధంగా ఉంటాయి.

1) **సిద్ధాంతపరమైన తప్పులు:** గణక శాస్త్ర సూత్రాలకు విరుద్ధంగా వ్యాపార వ్యవహారాలను రాయడం వల్ల జరిగే తప్పులను సిద్ధాంతపరమైన తప్పులు అంటారు. ఉదా: యంత్రాల కొనుగోలు, కొనుగోలు ఖాతాకు డెబిట్ చేసారు.

2) **ఆకృత తప్పులు:** ఖాతా పుస్తకాలలో పూర్తిగా కాని లేదా కొంత మేరకాని వ్యాపార వ్యవహారాలను నమోదు చేయకుండా వదిలివేయడం వల్ల జరిగే తప్పులను ఆకృత తప్పులు అంటారు.
ఉదా: 1. చిట్టాలో ఒక వ్యవహారానికి పద్దు రాయకపోవడం, 2. అరుణ్‌కు చెల్లించిన నగదు, నగదు పుస్తకంలో నమోదు కాలేదు.

3) **అకార్యకరణ దోషాలు:** తప్పుగా నమోదు, తప్పుడు నిర్ణయం, తప్పుగా ముందుకు తీసుకుపోవడం, తప్పు నిల్వ చేయడం మొదలైన వాటిని ఆకార్యకరణ దోషాలు అంటారు.

4) **సరిపెట్టే తప్పులు:** రెండు లేదా అంతకన్నా ఎక్కువ తప్పులు జరిగినపుడు, ఒక తప్పును మరొక తప్పుతో సరిపెట్టినట్లయితే దానిని సరిపెట్టే తప్పులు అంటారు.
ఉదా: రమేష్‌కు చెల్లించినది రూ. 5000/–, తప్పుగా రూ. 500/– గా నమోదు చేసి, దానిని సరిదిద్దేందుకు సురేష్ వద్ద నుంచి వచ్చిన నగదు రూ॥ 10000/–ను, రూ. 5,500/–గా నమోదు చేయడం.

5) **ఖాతాలో తప్పువైపున నమోదు చేసే దోషాలు:** ఒక ఖాతాలో రాయవలసిన అంశాన్ని వేరొక ఖాతాలో రాయడాన్ని తప్పువైపున నమోదు చేయడం అంటారు. ఉదా: రాజేష్‌కు చెల్లించిన మొత్తం రూ. 2000/–లు, నరేష్ ఖాతాకి డెబిట్ చేయడం.

TSBIE

4. క్రింది దోషాలను సవరించండి.

ఎ) కిషోర్‌కు అమ్మిన సరుకు రూ. 5000, కొనుగోలు పుస్తకంలో రాసుకొన్నారు.
బి) కిరణ్‌కు చెల్లంచిన జీతం రూ. 1000, అతని వ్యక్తిగత ఖాతాకు డెబిట్ చేశారు.
సి) రాజు వద్ద అరువుకి కొన్న సరుకు రూ. 2000, కొనుగోలు పుస్తకంలో రాశారు.
డి) యంత్రాల కోసం పెట్టిన ఖర్చు రూ. 1000, తప్పుగా యంత్రాల మరమ్మత్తుల కాతాలో డెబిట్ చేశారు.
సి) రఘు వాపసు చేసిన సరుకు రూ. 1500, కొనుగోలు వాపసుల పుస్తకంలో నమోదు చేశారు.

జ. **సవరణ పద్దులు**

క్రమ సంఖ్య	**వివరాలు**		**అ.పు సంఖ్య**	**డెబిట్ రూ.**	**క్రెడిట్ రూ.**
ఎ)	కిషోర్ ఖాతా	Dr		10,000	
	To అమ్మకాల ఖాతా				5,000
	To కొనుగొలు ఖాతా				5,000
	(అరువు అమ్మకాలు, కొనుగోలు కాతాలో తప్పు నమోదును సవరించినందున)				

బి)	జీతాల ఖాతా	Dr		1,000	
	To కిరణ్ కాతా				1,000
	(తప్పుగా డిబిట్ అయిన కిరణ్ ఖాతాను సవరించినందున)				
సి)	సరుకు ఖాతా	Dr		2,000	
	To కొనుగోలు ఖాతా				2,000
	(తప్పుగా డెబిట్ అయినకొనుగోలు ఖాతాను సవరించినందున)				
డి)	యంత్రాల కాతా	Dr		10,000	
	To యంత్రాల మరమ్మతుల ఖాతా				10,000
	(తప్పుగా డెబిట్ అయిన యంత్రాల మరమ్మతుల ఖాతాను సవరించినందున)				
ఇ)	కొనుగోలు వాపసుల ఖాతా	Dr		1,500	
	అమ్మకాల వాపసుల ఖాతా	Dr		1,500	
	To రఘు ఖాతా				3,000
	(కొనుగోలు వాపసుల పుస్తకంలో తప్పుగా నమోదైన వ్యవహారాన్ని సవరించినందున)				

Questions for Practice

1. క్రింది దోషాలను సవరించండి.

ఎ) నరేష్‌కు అమ్మిన సరుకు రూ. 3000, కొనుగోలు పుస్తకంలో రాసుకొన్నారు.

బి) హరేష్‌కు చెల్లించిన జీతం రూ. 1500, అతని వ్యక్తిగత ఖాతాకు డిబిట్ చేశారు.

సి) సురేష్ వద్ద అరువుకు కొన్న సరుకు రూ. 2500, కొనుగోలు పుస్తకంలో రాశారు.

డి) భవనాల కోసం పెట్టిన ఖర్చు రూ. 8000, తప్పుగా భవనాల మరమ్మతుల ఖాతాలో డెబిట్ చేశారు.

ఇ) మహేష్ వాపసు చేసిన సరుకు రూ. 2000, కొనుగోలు వాపసుల పుస్తకంలో నమోదు చేశారు.

2. క్రింది దోషాలను సవరించండి.

ఎ) ఫర్నీచర్ అమ్మకాలు రూ. 4000, అమ్మకాల ఖాతాలో క్రెడిట్ చేశారు.

బి) యంత్రం మరమ్మతుల ఖర్చు. రూ. 2000, యంత్రాల ఖాతాకు డెబిట్ చేశారు.

సి) భరత్ వద్ద అరువుకు కొన్న సరుకు రూ. 3000, కొనుగోలు పుస్తకంలో రాశారు.

డి) శరత్ వాపసు చేసిన సరుకు రూ. 2500, కొనుగోలు వాపసుల పుస్తకంలో నమోదు చేశారు.

ఇ) శశాంత్‌కు చెల్లించిన వేతనం రూ. 3500, అతని వ్యక్తిగత ఖాతాకు డెబిట్ చేశారు.

TSBIE

యూనిట్ **5**

ముగింపు లెక్కలు

VERY SHORT ANSWER TYPE QUESTIONS (2 MARKS)

1. మూలధనంపై వడ్డీ అంటే ఏమిటి?

జ. మూలధనం మీద వడ్డీ వ్యాపార సంస్థ యజమానికి చెల్లిస్తారు. వ్యాపార సంస్థ దృష్టిలో మూలధనం మీద వడ్డీ ఖర్చు.

2. సొంతవాడకాల మీద వడ్డీ అంటే ఏమిటి?

జ. వ్యాపార సంస్థ యజమాని సొంతవాడకాలమీద వడ్డీని సంస్థకు చెల్లిస్తారు. వ్యాపారసంస్థ దృష్టిలో సొంత వాడకాల మీద వడ్డీ ఆదాయం.

3. రానిబాకీలు అంటే అర్థం ఏమిటి?

జ. రుణగ్రస్తుల నుంచి రావలసిన మొత్తంలో కొంత మొత్తం లేదా పూర్తి మొత్తం రాకపోవడాన్ని రానిబాకీలు అంటారు. రానిబాకీలు సంస్థకు నష్టం.

4. రావలసిన ఆదాయం అంటే ఏమిటి?

జ. వ్యాపార సంవత్సరాంతానికి ఆర్జించి, ఇంకా వసూలుకాని ఆదాయాలను రావలసిన ఆదాయం అంటారు. ఈ ఆదాయాలను ఆస్తిగా చూపించాలి.

TSBIE

ESSAY TYPE QUESTIONS (20 MARKS)

1. దిగువ ఇచ్చిన అంకణా నుంచి రిషి ట్రేడర్స్ వారి ముగింపు లెక్కలను 31-03-2018లో అంతమయ్యే సంవత్సరానికి తయారు చేయండి.

డెబిట్ నిల్వలు	అంకణా మొత్తం ₹	క్రెడిట్ నిల్వలు	మొత్తం ₹
ప్రారంభ సరుకు	5,000	మూలధనం	22,000
కొనుగోళ్ళు	4,700	రుణ దాతలు	3,000
వేతనాలు	800	చెల్లింపు బిల్లులు	5,400
రవాణా	500	డిస్కౌంటు	2,400
అద్దె	1,000	అమ్మకాలు	9,000
జీతాలు	1,200	ఓవర్ డ్రాఫ్ట్	2,000
అడ్వర్టైజ్‌మెంటు ఖర్చులు	800		
కస్టమ్‌సస సుంకాలు	600		
ఫ్యాక్టరీ భీమా	300		
యంత్రాలు	12,000		
రుణగ్రస్తులు	6,000		
ఫర్నిచర్	9,000		
స్పీడ్ పోస్టు చార్జీలు	700		
రాని బాకీలు	800		
	43,800		**43,800**

సర్దుబాట్లు:

(1) ముగింపు సరుకు విలువ ₹ 5,400 (2) ముందుగా చెల్లించిన వేతనాలు ₹ 300

(3) చెల్లించాల్సిన అద్దె ₹ 400(4) యంత్రలపై 5% మరియు ఫర్నిచర్ పై 10% తరుగుదల ఏర్పాటు చేయండి.

జ. 31-03-2018తో అంతమయ్యే సంవత్సరానికి రిషి ట్రేడర్స్ యొక్క వర్తకపు ఖాతా

Dr Cr

వివరాలు		మొత్తం ₹	వివరాలు	మొత్తం ₹
To ప్రారంభ సరుకు		5,000	By అమ్మకాలు	9,000
To కొనుగోళ్ళు		4,700	By ముగింపు సరుకు	5,400
To వేతనాలు	800			
(–) ముందుగా చెల్లించినవి	300	500		
To రవాణా		500		
To కస్టమ్స్ సుంకం		600		
To ఫ్యాక్టరీ అద్దె		300		
To స్థూల లాభం (లాభ నష్టాల ఖాతకు మల్లింపు)		2,800		
		14,400		14,400

TSBIE

31-03-2018 లో అంతమయ్యే సంవత్సరానికి రిషి ట్రేడర్ఎస యొక్క లాభనష్టాల ఖాతా

Dr | Cr

వివరాలు		మొత్తం ₹	వివరాలు	మొత్తం ₹
To జాతాలు		1,200	By స్థూల లాభం	2,800
To అద్దె	1000		By డిస్కౌంటు	2,400
(+) చెల్లించాల్సిన అద్దె	400		By నికర నష్టం	1,600
To డిస్కౌంటు		1400	(మూలధన ఖాతాకు మళ్లింపు)	
To అడ్వర్టైజ్‌మెంటు ఖర్చులు		800		
To స్పీడుపోస్టు చార్జీలు		700		
To యంత్రాలపై తరుగుదల		600		
To ఫర్నిచర్ పై తరుగుదల		900		
To రాని బాకీలు		800		
		6,800		6,800

31-03-2018 తేదీ నాటి రిషి ట్రేడర్స్ వారి ఆస్తి – అప్పుల పట్టీ

అప్పులు		మొత్తం ₹	ఆస్తులు		మొత్తం ₹
మూలధనం	22,000		యంత్రాలు	12,000	
(–) నికర నష్టం	1600	20,400	(–) తరుగుదల	600	11,400
రుణదాతలు		3,000	ఫర్నిచర్	9,000	
చెల్లింపు బిల్లులు		5,400	(–) తరుగుదల	900	8,100
ఓవర్ డ్రాఫ్ట్		2,000	రుణగ్రస్తులు		6,800
చెల్లించవలసిన అద్దె		400	ముందుగా చెల్లించిన వేతనాలు		300
			ముగింపు సరుకు		5,400
		31,200			31,200

TSBIE

Questions for Practice

2. ఈ క్రింది అంకణా నుంచి 31-03-2019తో అంతమయ్యే సంవత్సరానికి సాన్వి ట్రేడర్స్ ముగింపు లెక్కలను తయారు చేయండి.

Dr Cr

డెబిట్ నిల్వలు	మొత్తం ₹	క్రెడిట్ నిల్వలు	మొత్తం ₹
నగదు	3,000	బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్	1,000
కొనుగోళ్ళు	5,000	అమ్మకాలు	9,000
వేతనాలు	1,000	కొనుగోలు వాపసులు	500
ప్రారంభ సరుకు	2,500	మూలధనం	15,000
జీతాలు	1,000	వచ్చిన కమీషన్	1200
భీమా	900	రుణదాతలు	1,000
కొనుగోలు రవాణా	500		
ఫర్నిచర్	2,000		
అమ్మకాల వాపసులు	600		
అద్దె	800		
యంత్రాలు	5,000		
రుణగ్రస్తులు	4,000		
డిస్కౌంటు	400		
వసులు బిల్లులు	1,000		
	27,700		27,700

TSBIE

సర్దుబాట్లు:

(1) ముగింపు సరుకు ₹ 4,500,

(2) చెల్లించవలసిన జీతాలు ₹ 500

(3) ముందుగా చెల్లించిన భీమా ₹ 400

(4) యంత్రాలపై తరుగుదల 10%

3. **ఈ క్రింది ఇచ్చిన అంకణా నుండి 31-03-2018తో అంతమయ్యే సంవత్సరానికి రవి ట్రేడర్‌స వారి ముగింపు లెక్కలను తయారు చేయండి.**

Dr Cr

డెబిట్ నిల్వలు	అంకణా మొత్తం ₹	క్రెడిట్ నిల్వలు	మొత్తం ₹
ప్రారంభ సరుకు	1,000	అమ్మకాలు	20,000
చేతిలో నగదు	6,000	వాపసులు	800
బ్యాంకులో నగదు	1,500	మూలధనం	40,000
కొనుగోళ్ళు	11,000	రుణదాతలు	4,250
వేతనాలు	3,000	డిస్కౌంటు	800
వాపసులు	1,000		
కొనుగోలు రవాణా	1,000		
అమ్మకాల రవాణా	500		
పెట్టుబడులు	10,000		
పేటెంట్లు	7,000		
జీతాలు	1,300		
లీగల్ చార్జీలు	600		
భీమా	800		
సొంత వాడకాలు	1,000		
రుణగ్రస్తులు	12,000		
డిస్కౌంటు	750		
ముద్రణ & స్టేషనరీ	1,400		
యంత్రాలు	6,000		
	68,850		65,850

సర్దుబాట్లు:

(1) ముగింపు సరుకు ₹ 2,100

(2) చెల్లించివలసిన స్టేషనరీ ₹ 600.

(3) యంత్రాలపై తరుగుదల 10%

(4) ముందుగా చెల్లించిన వేతనాలు ₹ 500.

TSBIE

1. సరిత ట్రేడర్స్ వారి కింది అంకణా నుండి 31-03-2018 లో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు లెక్కలను తయారు చేయండి.

Dr Cr

డెబిట్ నిల్వలు	అంకణా మొత్తం ₹	క్రెడిట్ నిల్వలు	మొత్తం ₹
కొనుగోళ్ళు	20,000	అమ్మకాలు	52,000
జీతాలు	5,000	రుణదాతలు	18,500
వేతనాలు	7,800	మూలధనం	30,000
భవనాలు	24,000	వచ్చిన వడ్డీ	2,000
కొనుగోలు రవాణా	400	చెల్లింపు బిల్లులు	5,200
గ్యాస్ బొగ్గు & నీరు	200	బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్	5,500
ఆఫీసు ఖర్చులు	600	చెల్లించవలసిన అద్దె	800
కమీషన్	300		
రుణగ్రస్తులు	25,000		
ప్రారంభ సరుకు	600		
యంత్రాలు	12,000		
భీమా	400		
బ్యాంకు నిల్వ	4,000		
వసూలు బిల్లులు	2,000		
నగదు	1,300		
ఫర్నిచర్	5,000		
	1,14,000		1,14,000

సర్దుబాట్లు:

(1) ముగింపు సరుకు ₹ 9,000

(2) చెల్లించివలసిన జీతాలు ₹ 1000.

(3) ముందుగా చెల్లించిన బీమా ₹ 100 (4) 5% రానిబాకీల నిధిని ఏర్పాటు చేయండి

(5) ఫర్నిచర్‌పై తరుగుదల ₹ 200.

TSBIE

జ. 31-03-2018తో అంతమయ్యే సంవత్సరానికి సరిత ట్రేడర్స్ యొక్క వర్తకపు ఖాతా

Dr Cr

వివరాలు	మొత్తం ₹	వివరాలు	మొత్తం ₹
To ప్రారంభ సరుకు	6,000	By అమ్మకాలు	52,000
To కొనుగోళ్ళు	20,000	By ముగింపు సరుకు	9,000
To వేతనాలు	7,800		
To కొనుగోలు రవాణా	400		
To గ్యాసు, బొగ్గు & నీరు	200		
To స్థూల లాభం (లాభ నష్టాల ఖాతకు మళ్లింపు)	26,600		
	61,000		61,000

31-03-2018 లో అంతమయ్యే సంవత్సరానికి సరిత ట్రేడర్స్ యొక్క లాభనష్టాల ఖాతా

Dr Cr

వివరాలు		మొత్తం ₹	వివరాలు	మొత్తం ₹
To జాతాలు	5,000		By స్థూల లాభం	26,600
(+) చెల్లించాల్సిన అద్దె	1,000	6,000	By వచ్చిన వడ్డీ	2,000
To ఆఫీసు ఖర్చులు		600		
To కమీషన్		300		
To భీమా	400			
(-) ముందుగా చెల్లించినది	100	300		
To రానిబాకీలు నిధి		1,250		
To ఫర్నిచర్ పై తరుగుదల		200		
To నికర లాభం (మూలధన ఖాతాకు మళ్లింపు)		19,950		
		28,600		28,600

TSBIE

సరిత ట్రేడర్స్ యొక్క 31-03-2018 నాటి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు		మొత్తం ₹	ఆస్తులు		మొత్తం ₹
మూలధనం	30,000		భవనాలు		24,000
(+) నికర లాభం	19,950	49,950	రుణగ్రస్తులు	25,000	
రుణదాతలు		18,500	(-)5% రాని బాకీల నిధి	1,250	23,750
చెల్లింపు బిల్లులు		5,4200	యంత్రాలు		12,000
బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్		5,500	ఫర్నిచర్	5,000	
			(-) తరుగుదల	200	4,800
చెల్లించవలసిన అద్దె		800	వసూలు బిల్లులు		2,000
చెల్లించవలసిన జీతాలు		1,000	బ్యాంకు నిల్వ		4,000
			నగదు		1,300
			ముందుగా చెల్లించిన భీమా		100
			ముగింపు సరుకు		9,000
		80,950			80,950

Questions for Practice

1. హరి ట్రేడర్స్ వారి కింది అంకాణా నుండి 31-03-2018లో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు లెక్కలను తయారు చేయండి.

Dr Cr

డెబిట్ నిల్వలు	మొత్తం ₹	క్రెడిట్ నిల్వలు	మొత్తం ₹
To 1-4-2017న సరుకు నిల్వ	2,000	By మూలధనం	60,000
To ప్లాంటు, యంత్రాలు	14,000	By అమ్మకాలు	30,000
To వేతనాలు	1,200	By డిస్కౌంటు	1,200
To భూమి, భవనాలు	30,000	By రుణదాతలు	4,200
To కొనుగోళ్ళు	15,000	By కొనుగోలు వాపసులు	500
To వసూలు బిల్లులు	9,300	By వడ్డీ	1,500
To రుణగ్రస్తులు	15,000	ఓవర్ డ్రాఫ్ట్	6,000
To బ్యాంకులో నగదు	10,000	కమీషన్	1,200
To అద్దె	2,500	చెల్లింపు బిల్లులు	5,000
To న్యాయపరమైన ఖర్చులు	1,200		
To భీమా	600		
To జీతాలు	1,500		
To ఫర్నిచర్	5,000		
To గ్యాసు, నీరు	400		
రవాణా	600		
ఫ్రైట్	800		
	1,09,600		1,09,600

TSBIE

సర్దుబాట్లు

(1) 31-8-2018 న సరుకు నిల్వ రూ. 5600

(2) చెల్లించవలసిన వేతనాలు 700.

(3) ముందుగా చెల్లంచిన భీమా రూ. 200

(4) ఫర్నిచర్‌పై 10% తరుగుదల ఏర్పాటు చేయండి

(5) రూ. 1500 రాని బాకీలుగా రద్దు చేయండి.

2. క్రింది అంకణా నుంచి బృందావన్ ట్రేడర్స్ యొక్క ముగింపు లెక్కలను 31-3-2019 లో అంతమయ్యే సంవత్సరానికి తయారు చేయండి.

డెబిట్ నిల్వలు	మొత్తం రూ.	క్రెడిట్ నిల్వలు	మొత్తం రూ.
జీతాలు	6,000	అమ్మకాలు	47,000
కొనుగోళ్ళు	22,000	రుణదాతలు	10,000
వేతనాలు	7,800	మూలధనం	25,000
కొనుగోలు రవాణా	400	చెల్లింపు బిల్లులు	5800
ఆఫీసు ఖర్చులు	500		
కమీషన&	600		
రుణగ్రస్తులు	30,000		
ఫర్నిచర్	3,000		
యంత్రాలు	10,000		
భీమా	400		
బ్యాంకు నిల్వ	4,000		
వసూలు బిల్లులు	2,000		
నగదు	1100		
	87,800		87,800

సర్దుబాట్లు

(1) చెల్లించవలసిన వేతనాలు రూ. 2000,

(2) చెల్లించవలసిన జీతాలు రూ. 1000.

(3) 5% రాని బాకీల కోసం ఏర్పాటు చేయండి.

(4) తరుగుదల : ఫర్నిచర్‌పై రూ. 150 మరియు యంత్రాలపై రూ. 500

(5) ముగింపు సరుకు రూ. 11,000

TSBIE